

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రికలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్



APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com




**ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు**

2 లో..


ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 13 - 06- 2025 | సంపుటి : 15 | సంచిక : 307 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి




# వినువీధిలో విగతజీవులై..

- విమాన ప్రమాదంలో 242మంది దుర్మరణం
- అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాద సంఘటన
- టేకాఫ్ అయిన కాసేపటికే కుప్పకూలిన ఫ్లైట్
- మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ
- విమాన ప్రమాదంపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి
- ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా
- నివాస ప్రాంతంలో ప్రమాదం వల్ల మృతుల సంఖ్య పెరిగే ఛాన్స్

**గాంధీనగర్ :** మహాఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమానప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాతపడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకుంది. మేఘానిలో ఎయిర్ ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలిపోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానంలో ఉన్న 242 మృతి చెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఎయిర్ ఇండియా కూడా ఎక్స్ వేదికగా ప్రమాదాన్ని ధ్రువీ కరించింది. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతో పాటు ఒక కెనడా వాసి ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారు. అంబులెన్స్‌లు, ఫైరింజిన్లు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. బిఎస్‌ఎఫ్ సిబ్బంది సిబ్బంది సహాయకచర్యల్లో పాల్గొన్నారు. పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. 2కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గుజరాత్‌కు బయల్దేరారు. ప్రమాదంపై గుజరాత్ సిఎంకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ చేసి ఆరా తీశారు. విమానంలో మాజీ సిఎం విజయ్ రూపానీ ఉన్నట్లు సమాచారం. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే





మిగతా 2వ పేజీలో..

## కూతరు కోసం లండన్ బయల్దేరిన రూపానీ



- అంతలోనే విమాన ప్రమాదంలో హఠాన్మరణం
- ఘటనపై సర్వత్రా దిగ్భ్రాంతి

**గాంధీనగర్ :** అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మొత్తం 242 మంది మరణించారు. ఈ జాబితాలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్ పౌరులు, 7 పోర్చుగీసు, ఒకరు కెనడియన్, 12 మంది విమాన సిబ్బంది ఉన్నారు. ఈ ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాని సైతం మరణించారు. మరో వైపు 50 మృతదేహాలను విమాన శకలాల నుంచి వెలికి తీశారు. సహాయక

మిగతా 2వ పేజీలో..

## డ్రీమ్‌లైనర్ విమానాల భద్రతపై అనుమానాలు

### ఉత్పత్తి..నాణ్యతలపై పలు సందేహాలు

**అహ్మదాబాద్ :** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురైంది. లండన్‌లోని గాట్విక్‌కు వెళ్తున్న ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ-171 కుప్పకూలింది. ఇది బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం. టేకాఫ్ అయిన కొద్ది సమయంలోనే అదుపు తప్పింది. విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదం తర్వాత సంఘటనా స్థలానికి చేరుకొని, సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం నేపథ్యంలో బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్ విమానాల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గతంలోనూ ఈ విమానాలు వివాదాల్లో కూరుకుపోయాయి. ఉత్పత్తి ప్రక్రియ.. నాణ్యతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గతంలో ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్, స్కిన్ సర్ఫేసింగ్ సమస్యలపై పలువురు ఇంజినీర్లు ఆరోపణలు వ్యక్తం చేశారు. బోయింగ్ అక్రమాలకు పాల్పడుతోందంటూనే విమానాల తయారీలో షార్ట్‌కట్స్ వైఫల్యాలపై హెచ్చరికలు జారీచేశారు. ఈ క్రమంలో 2020లో అనేక బోయింగ్ 787 విమానాలను ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్ స్కిన్ సర్ఫేసింగ్ సహా నాణ్యత నియంత్రణల సమస్యల కారణంగా గ్రౌండింగ్ చేశారు. బోయింగ్ ఇంజినీర్ సామ్ సలేహ్‌పూర్ 787, 777 రెండింటిలోనూ తయారీ షార్ట్‌కట్స్, తయారీ వైఫల్యాలపై హెచ్చరికలు చేశారు. ఆయా సమస్యలు విమానాల వయసు పెరిగే కొద్ది ప్రమాదాల బారినపడే అవకాశాలుంటాయని హెచ్చరించారు. విజిల్‌బ్లోయర్ వాదనలపై ఎఫ్ఏఏ సైతం దర్యాప్తు చేశారు. 787 నిర్మాణాన్ని ప్రభావితం చేసే ఏరో స్పేస్ -గ్రేడ్ టైటానియం మిశ్రమం బదులుగా స్టాండర్డ్ టైటానియం తదితన

మిగతా 2వ పేజీలో..

## వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను

- మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కీలక ప్రకటన
- తాను ఏడు పర్యాయాకేంద్ర చట్టసభలకు ఎన్నికవుతూ వచ్చా
- ఢిల్లీలో ఎన్డీఎస్ఏ అధికారులతో వరుస భేటీలతో బిజీబిజీ



**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :** శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్‌బీసీ) సొరంగ ప్రమాదం కారణంగా ఇన్‌లెట్‌లోని టన్నెల్ బోరింగ్ మిషన్(టీబీఎం) పూర్తిగా దెబ్బతిన్నదని, అది ఇక పనికిరాదని, ఆ శిథిలాలను బయటకు తీయడానికి కూడా సాధ్య పడదని సాగు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడించారు. అత్యాధు ని క టెక్నాలజీతో పక్కనుంచి మరో సొరంగ నిర్మాణం చేపడతామని తెలిపారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర జల్‌శక్తి, రక్షణ శాఖ మంత్రులతోపాటు సీడబ్ల్యూసీ చైర్మన్, ఎన్డీఎస్ఏ చైర్మన్‌ను మంత్రి ఉత్తమ్ బుధవారం కలిశారు. అనంతరం అక్కడి మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలను వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీలో మిగిలిన తొమ్మిది కిలోమీటర్ల సొరంగం పనులను వచ్చే రెండేండ్లలో పూర్తిచేయడానికి చర్యలు చేపడుతున్నామని, అందుకోసం రక్షణ శాఖ సహకారాన్ని కోరామని వివరించారు. ఆర్మీలోని కల్నల్ పరీక్షిత్ మెహ్రా, సరిహద్దు రోడ్డు సంస్థ మాజీ డీజీ జనరల్ హర్పాల్‌సింగ్‌ను తెలంగాణ రాష్ట్రానికి డిప్యూటేషన్‌పై పంపేందుకు కేంద్రం అంగీకరించిందని, సొరంగాల నిర్మాణంలో వారిరువురూ నిష్ణాతులని వెల్లడించారు. పరీక్షిత్ మెహ్రాను ప్రత్యేక కార్యదర్శిగా, జనరల్ హర్పాల్‌సింగ్‌ను గౌరవ సలహాదారుగా తీసుకుంటున్నామని వెల్లడించారు. అంతేకాకుండా ఎన్జీఆర్ఐ నిష్ణాతుడు ప్రొఫెసర్ తివారీతోపాటు ధన్బాద్‌లోని

మిగతా 2వ పేజీలో..

## మెడికల్ కాలేజీ హాస్టల్‌పై కూలిన విమానం

- ప్రమాదంలో ఐదుగురు వైద్య విద్యార్థుల మృతి
- క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు
- మృతుల సంఖ్యపై సందిగ్ధం

**మృతులకు కోటి పరిహారం**

మెడికల్ కాలేజీ హాస్టల్ భవన పునర్నిర్మాణం

టాటా గ్రూప్ సంస్థ ప్రకటన

2 లో..

**అహ్మదాబాద్ :** గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం చోటు చేసు కున్న క్రమంలో విమానం బిజె ప్రభుత్వ మెడికల్ కాలేజ్ విద్యార్థుల హాస్టల్ భవనాలపై కూలింది. ఈ ప్రమాదంలో పలువు వైద్య విద్యార్థులు మృతి చెంది నట్లు తెలుస్తోంది. భోజన సమయం కావడంతో అధి, కశాతం మంది విద్యార్థులు హాస్టల్‌లోనే ఉన్నారు. అదే సమయంలో విమానం కూలిపోయింది. దీంతో పలువు విద్యార్థులు మృత్యువాత పడినట్లు సమాచాం ౦. విమానం హాస్టల్ భవనంపై కూలిపోవడంతో భవనాలకు మంటలు అంటుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. గాయపడిన వైద్య విద్యార్థులను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అహ్మదా బాద్‌లో ప్రమాదానికి గురైన ఎయిర్ ఇండియా విమానం ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 జనావాసాల్లో పడింది. దీనిలోని కొన్ని భాగాలు అక్కడే ఉన్న బీజే మెడికల్ కాలేజీ యూజీ హాస్టల్

మిగతా 2వ పేజీలో..



## చట్టం ముందు అందరూ సమానులే

### కాళేశ్వరం కమిషన్ ముందు కెసిఆర్ హాజరుపై కోదండరామ్



**హైదరాబాద్- నీలగిరివార్త :** చట్టానికి ఎవరూ అతీతులు కారని, ప్రజా సొమ్మును ఇష్టారీతిన ఖర్చు చేయడం వల్లే కమిషన్ ఎదుట మాజీ సీఎం కేసీఆర్ విచారణకు హాజరయ్యారని ఎమెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆయన హయాంలో రూ.లక్ష కోట్లు వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని, ఈ నేపథ్యంలో కేసీఆర్ విచారణకు హాజరైనందుకు కొందరు రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. నాంపల్లిలోని టీజేఎస్

మిగతా 2వ పేజీలో..

## కేబినేట్‌లో గొల్లకుర్మలకు ప్రాతినిధ్యం ఇవ్వాల్సిందే

- ఆలేరు ఎమ్మెల్యే, విప్ బీర్ల ఐలయ్య డిమాండ్



**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణలో గొల్లలు, కుర్మలు వేరని దుష్ప్రచారం చేశారని.. కానీ గొల్లలు, కుర్మలు ఒక్కటే అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గొల్ల, కుర్మల తరుపున తాను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉన్నానని గుర్తు చేశారు. గొల్ల, కుర్మలు లేకుండా ఇప్పటి వరకు కేబినెట్ లేదని.. ఈసారి

మిగతా 2వ పేజీలో..

## చంద్రబాబుతో టాలీవుడ్ ప్రముఖుల భేటీ

- 15న కలిసేందుకు అపాయింట్‌మెంట్



**అమరావతి :** టాలీవుడ్‌లో ఆసక్తిపరిణామాలు చోటు చేసుకోబోతున్నాయి. ఆంధ్రలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొచ్చింది. ఈ కాలంలో టాలీవుడ్‌ప్రముఖులు ఏపీ సీఎం చంద్రబాబును కలవకపోవడం పెద్ద చర్చనీయాంశంగా

మిగతా 2వ పేజీలో..

# విమాన ప్రమాదంపై మోడీ దిగ్భ్రాంతి

- కేంద్రమంత్రి అమిత్ షా, రామ్మోహన్‌లతో ఆరా
- తక్షణం వెళ్లి సహాయక చర్యలు పర్యవేక్షించాలని ఆదేశం



**న్యూఢిల్లీ :** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలింది. ఈ ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే ప్రమాదంపై ఆరా తీశారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని.. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల వేగవంతం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని కేంద్రమంత్రిని ఆదేశించారు. అటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే అహ్మదాబాద్ వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని రామ్మోహన్ నాయుడు, అమిత్ షాకు ప్రధాని సూచించారు. విమాన ప్రమాదంపై దర్యాప్తు చేయనున్నట్లు పౌరవిమానయాన శాఖ వర్గాలు వెల్లడించాయి. అటు- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) రంగంలోకి దిగింది. ఏఏఐబీ డీజీ, ఇతర అధికారులు ఘటనాస్థలానికి బయల్దేరారు. ప్రమాదానికి గల కారణాలపై వారు సమీక్ష చేపట్టనున్నారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు.. 53 మంది బ్రిటన్ పౌరులు. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## మృతుల సంఖ్య పెరిగే ఛాన్స్

**అహ్మదాబాద్ పోలీసు కమిషనర్ జీఎస్ మాలిక్**

**అహ్మదాబాద్ :** అహ్మదాబాద్‌లో ఇవాళ జరిగిన విమాన ప్రమాదంలో 242 మంది మరణించారు. విమానాశ్రయం నుంచి టేకాఫ్ తీసుకున్న కొన్ని క్షణాల్లోనే ఆ విమానం కూలింది. ప్రమాదం నుంచి ఎవరూ బ్రతికినట్లు- లేరని అహ్మదాబాద్ పోలీసు కమిషనర్ జీఎస్ మాలిక్ తెలిపారు. అంతర్జాతీయ మీడియా సంస్థ ద అసోసియేటెడ్ ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వెల్లడించారు. రెసిడెన్షియల్ ప్రాంతంలో విమానం కూలడం వల్ల అదనంగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు ఆయన చెప్పారు. అయితే బోయింగ్ డ్రీమ్‌లైనర్ ప్రమాదం వల్ల మొత్తం ఎంత మంది చనిపోయారన్న విషయాన్ని ఇప్పుడే చెప్పలేమని, దానిపై త్వరలో ప్రకటన చేస్తామన్నారు. ప్రమాద సమయంలో విమానంలో 232 మంది ప్రయాణికులు, 10 మంది సిబ్బంది ఉన్నారు. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటీ-ష్ జాతీయులు, ఏడు మంది పోర్చుగీస్, ఓ కెనడా దేశస్థుడు ఉన్నారు. అహ్మదాబాద్‌లోని మేఘనీనగర్ ఏరియాలో ఉన్న దార్‌పుర్‌లో విమానం కూలింది. ఎమర్జెన్సీ బృందాలు ఆ ప్రాంతానికి హుటాహుటిన చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. ఏ కారణం చేత ప్రమాదం జరిగిందో అధికారులు ఇంకా నిర్ధారించలేదు. విమానంలో ప్రయాణిస్తున్న మాజీ సీఎం విజయ్ రూపానీ మృతిచెందినట్లు గుజరాత్ ప్రభుత్వం ప్రకటించింది.



# ఇదొక ఘోర విషాద ఘటన

**సంతాపం ప్రకటించిన విదేశాంగ శాఖ**

**అహ్మదాబాద్ :** అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాద దుర్ఘటనపై కేంద్ర విదేశాంగ శాఖ ప్రకటన చేసింది. ఈ ప్రమాదంలో చాలా మంది మరణించినట్లు- వెల్లడించింది. అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఘటన మాటలకందని పెను విషాదం. ఇప్పటివరకు ఉన్న అప్‌డేట్ ప్రకారం ఇందులో చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. మృతుల్లో ఎక్కువ మంది విదేశీయులు ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. ఘటనకు సంబంధించిన అప్‌డేట్స్‌ను సంబంధిత శాఖకు ఎప్పటికప్పుడు పంచుకుంటామని పేర్కొన్నారు. ప్రాణ నష్టంపై ఇప్పుడు కచ్చితమైన అంచనాకు రాలేమని, పూర్తి వివరాలకు మరికొంత సమయం పడుతుందని ఆయన తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు.. 53 మంది బ్రిటన్ పౌరులు. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# నూనె శ్రీధర్‌కు 14రోజుల రిమాండ్

**చంచల్‌గూడ జైలుకు తరలించిన పోలీసులు**

**హైదరాబాద్- నీలగిరివార్త :** నీటిపారుదల శాఖకు చెందిన కాళేశ్వరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్ ను రిమాండ్‌కు తరలించారు. మొత్తం 13 ప్రాంతాల్లో సోదాలు చేసిన ఏసీబీఅధికారులు.. ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టిన కేసులో ఏసీబీకోర్టు 14రోజుల రిమాండ్ విధించింది.దీంతో ఆయనను గురువారం తెల్లవారుజామున చంచల్‌గూడా జైలుకు తరలించారు. కాగా ఆయన బ్యాంకు లాకర్లను ఓపెన్ చేయడానికి ఏసీబీ అధికారులు కస్టడీకి కోరనున్నారు. రూ. వందల కోట్లు అక్రమాస్తులు కూడబెట్టినట్లు ఇప్పటికే ఏసీబీ గుర్తించింది. కాగా నీటిపారుదలశాఖకు చెందిన అవినీతి తిమింగలం ఏసీబీ వలకు చిక్కింది. చొప్పదండి డివిజన్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(ఈఈ)గా పనిచేస్తున్న నూనె శ్రీధర్‌ను ఆదాయానికి మించి ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఆయన అక్రమాస్తుల విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.100 కోట్లకు పైనే ఉంటుందని సమాచారం.

# ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు

**ఆదిలాబాద్- నీలగిరివార్త :**

ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు ఆరుగురు రైతలను బలితీసుకుంది. వేర్వేరు ప్రాంతాలో పిడుగపాటు కారణంగా మొత్తం ఆరుగురు మృతి చెందారు. విత్తనాలు వేయడానికి వెళ్లిన సమయంలో పిడుగు పడడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. అకాల వర్షం ఆరుగురు రైతులను పొట్టనబెట్టుకుంది. రెండు రోజులుగా అడపాదడపా కురిసిన వర్షాలతో విత్తనాలు వేసేందుకు సిద్ధమైన రైతుల కుటుంబాల్లో విషాదం నింపింది.ఏజెన్సీలోని గాదిగూడ మండలం పిప్పిరిలో 14 మంది రైతులు వ్యవసాయ కూలీలతో కలిసి మొక్కజొన్న విత్తులు వేసే క్రమంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం వచ్చింది. వర్షం నుంచి రక్షణ కోసం పొలంలోనే ఉన్న కర్రలతో ఏర్పాటు చేసిన గుడిసెలోకి అందరు వెళ్లారు. అదే సమయంలో గుడిసెపై పిడుగు పడింది. ఈ ఘటనలో పెందూర్ మాదర్రావు(45), సంజ(22),మంగం భీంబాయి (40),సిడాం రాంబాయి (45) అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన 10 మందిని తొలుత ఝరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ఆ తరువాత రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.

# మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

**మెడికల్ కాలేజీ హాస్టల్ భవన పునర్నిర్మాణం.. టాటా గ్రూప్ ప్రకటన**

**అహ్మదాబాద్ :** అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై టాటా గ్రూప్ స్పందించింది. ఈ విమాన ప్రమాద మృతుల కుటుంబాలకు టాటా గ్రూప్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఆ యా కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని వెల్లడించింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల వైద్య ఖర్చులన్నీ భరిస్తామని టాటా గ్రూప్ సంస్థ ఈ సందర్భంగా స్పష్టం చేసింది. బీజే మెడికల్ కాలేజ్ హాస్టల్ భవనాన్ని పునర్నిర్మిస్తామని వెల్లడించింది. ఈ మేరకు గురువారం టాటా గ్రూప్ ఎక్స్ వేదికగా స్పందించింది. మరోవైపు ఈ ప్రమాద ఘటన నుంచి ఒకరు ప్రాణాలతో బయటపడ్డారని అహ్మదాబాద్ నగర పోలీస్ కమిషనర్ వెల్లడించారు.11ఏ సీటు ప్రయాణికుడు రమేశ్ బతికారన్నారు. ఈ ప్రమాదం నుంచి బయటపడిన రమేశ్ బిశ్వాస్‌కు ఆసుపత్రిలో చికిత్స జరుగుతోందని వివరించారు. ఈ ప్రమాద మృతుల సంఖ్యపై ఇప్పుడే తామేమీ చెప్పలేమన్నారు. నివాస ప్రాంతంలో విమానం కూలినందున మృతుల సంఖ్య ఎక్కువే ఉండ వచ్చని అహ్మదాబాద్ నగర పోలీస్ కమిషనర్ అభిప్రాయ పడ్డారు.మరోవైపు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుపుతామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.

# చంద్రబాబుతో టాలీవుడ్ ప్రముఖుల భేటీ

మొదటిపేజీ తరువాయి..

మారింది. ఈ వ్యవహారంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. తన అసహనాన్ని బహిర్గతం చేశారు. పవన్ చేసిన వ్యాఖ్యలపై టాలీవుడ్ ప్రముఖులు స్పందించారు.ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, దిల్ రాజు వంటివారు పవన్ సూచనలను సానుకూలంగా తీసుకున్నారు.దిల్ రాజు అయితే,'పవన్ గారు నాకు అన్నలాంటివారు. ఆయన చెప్పినదాన్ని పరిశీలించకుండా ఉండలేం' అని పేర్కొన్నారు. దీంతో టాలీవుడ్ ప్రముఖులు కలిసి ఏపీ సీఎం చంద్రబాబును కలవాలన్న నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 15వ తేదీన ఉండవల్లిలో చంద్రబాబును కలిసేందుకు అప్పాయింట్ మెంట్ కోరారు. దాదాపు 30 మంది వరకు సినీ ప్రముఖులు సీఎంను కలవనున్నట్లు తెలుస్తోంది.

# చట్టం ముందు అందరూ సమానులే

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ జనసమితి గ్రేటర్ హైదరాబాద్ ప్లీనరీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కోదండరాం పార్టీ జెండా ఎగురవేశారు. ప్రొఫెసర్ జయంశంకర్, అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తప్పు చేస్తే చట్టం ముందు ఎవరైనా నిలబడి సమాధానం చెప్పాల్సిందేనన్నారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం కూలిపోయి, అప్పులు మాత్రం మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ ఎదుట కేసీఆర్ నిజాలు చెబితే బాగుంటు-ందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను వింటు-ందని, కేసీఆర్ పాలనలో అలాంటి అవకాశమే లేదన్నారు. రానున్న కాలంలో తెలంగాణ జనసమితిని మరింత బలోపేతం చేయాలని సూచించారు. నగర అధ్యక్షుడు ఎం.నర్సయ్య అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్‌రావు, బైరి రమేశ్, పల్లె వినయ్, రాంచందర్, ఆకుల శ్రీనివాస్, పాల్గొన్నారు.

# కేబినేట్‌లో గొల్లకుర్మలకు ప్రాతినిధ్యం ఇవ్వాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

కూడా మంత్రి వర్గంలో గొల్ల, కుర్మలకు చాన్స్ ఇవ్వాలని కోరారు. ఈ విషయంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలుస్తాం అని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. గురువారం పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌ని కలిసి గొల్ల, కుర్మలకు పార్టీలో, మంత్రి వర్గంలో అవకాశం కల్పించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కోరారు. గొల్ల, కుర్మలకు మంత్రి వర్గంలో, పార్టీ పదవులలో అవకాశం ఇవ్వాలి. గొల్ల, కుర్మలకు ఒక మంత్రి పదవి, ఒక అడ్వైజర్, ఒక ఎమ్మెల్సీ, ఐదు నామినేటెడ్ కార్పొరేషన్లు, ఐదు కమిషన్ సభ్యులు, ఒక వర్కింగ్ ప్రెసిడెంట్, మూడు వైస్ ప్రెసిడెంట్లు, ఎనమిది ప్రధాన కార్యదర్శులు, ఐదు డీసీసీలు ఇవ్వాలి. తెలంగాణలో గొల్ల, కుర్మలు 28 లక్షలు ఉన్నారు. ఇందులో గొల్లలు 6 లక్షలు, కుర్మలు 22 లక్షలు ఉన్నారు. గొల్లలు, కుర్మలు వేరని దుష్ప్రచారం చేశారు. కానీ గొల్లలు, కుర్మలు ఒక్కటే. గొల్ల, కుర్మల తరఫున నేను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉన్నా.గొల్ల,కుర్మలు లేకుండా ఇప్పటి వరకు కేబినెట్ లేదు. ఈసారి కూడా మంత్రి వర్గంలో గొల్ల, కుర్మలకు చాన్స్ ఇవ్వాలి' అని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు. మాకు జనాభా ప్రకారం అవకాశాలు ఇవ్వాలని పీసీసీ అధ్యక్షుడికి విజ్ఞప్తి చేశాం. సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలుస్తాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు న్యాయం జరుగుతుంది కానీ.. గొల్ల, కుర్మలకు కూడా అవకాశాలు ఇవ్వాలి. మా గొల్ల, కుర్మలకు న్యాయం చేస్తామని ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబుకు హామీ ఇచ్చారు. విద్యా, రాజకీయ, ఉపాధి అవకాశాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత

# ఖనిజ రంగంలో సింగరేణి - సీఎండీ ఎన్.బలరామ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



నిన్నటి వరకు బొగ్గు నిక్షేపాల ఉత్పత్తి, విద్యుత్ ఉత్పత్తితో దూసుకుపోతున్న సింగరేణి సంస్థ మరోడుగు ముందుకు వచ్చి కీలక ఖనిజాల రంగంలోకి అడుగువేసింది. ఈ నేపథ్యంలో గురువారం ఒడిశా రాష్ట్రంలోనీ భువనేశ్వర్ కేంద్రంగా ప్రముఖ పరిశోధన సంస్థ సి ఎస్ ఐ ఆర్ (కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ అనుబంధ సంస్థ అయిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సింగరేణి కీలక ఖనిజాల రంగంలోకి ప్రవేశించడానికి ఇది తొలిమెట్టుగా భావిస్తున్నట్లు హైదరాబాద్ సింగరేణి భవన్ నుండి ప్రకటన విడుదల చేసింది. ఒడిశా రాజధాని భువనేశ్వర్ లో నీతి ఆయోగ్ సభ్యులు, డి ఆర్ డి ఓ మాజీ డైరెక్టర్ జనరల్, పద్మ భూషణ్, వీకే సారస్వత్ సమక్షంలో గురువారం జరిగిన ఒప్పంద సమావేశంలో సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్, సి ఎస్ ఐ ఆర్-ఐఎం ఎంటి డైరెక్టర్ డాక్టర్ రామానుజ్ నారాయణ్ ఇరు సంస్థల ఉన్నతాధికారులు పాల్గొనట్లు పేర్కొన్నారు. ఈ ఒప్పందం విశేషాలను సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ వివరిస్తూ సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు కీలక ఖనిజాల రంగంలోకి కూడా అడుగు పెట్టాలని నిర్ణయించిందని, ఈ నేపథ్యంలో ఈ ఒప్పందం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని తెలియజేశారు. సింగరేణి సంస్థ గనులలో, సింగరేణి ప్రాంతాల్లో ఉన్న వివిధ రకాల కీలక ఖనిజాల ఉనికి అన్వేషణ, ఉత్పత్తిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సహకారం కోసం ఉమ్మడి భాగస్వామ్య పద్ధతిలో ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థ తాను చేపట్టదలచిన కీలక ఖనిజాల ఉత్పత్తిపై ఇచ్చే సూచనలకు అనుగుణంగా సి ఎస్ ఐ ఆర్, మరియు దాని అనుబంధ సంస్థ అయిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ, భువనేశ్వర్ వారు పూర్తిస్థాయి సాంకేతిక సహకారాన్ని అందించనున్నారని తెలిపారు. ఉత్పత్తి సమయంలో పూర్తి పర్యావరణహిత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని ఒప్పందంలో పొందుపరచడం జరిగిందన్నారు. సింగరేణి ఉపరితల కొన్ని గనులలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించబడిందని, అలాగే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి విద్యుత్ ఉత్పత్తి సందర్భంగా విడుదల అయ్యే ఫ్లై యాష్ లో కూడా వీటిని కనుగొనడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే మణుగూరుకు సమీపంలోని దుర్గం గుట్ట బ్లాకులో సగటున 266.21 పీపీఎం స్థాయిలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా బృందం శాంపిల్స్ ద్వారా నిర్ధారించారని తెలిపారు. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ తన వద్ద లభ్యమవుతున్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ నుండి కీలక ఖనిజాల ఉత్పత్తికి సంసిద్ధమైందని, ఇప్పటికే ఐఎంఎంటి ప్రాథమిక పరిశీలనలో ఫ్లై యాష్, బొగ్గు, సీన్ క్లేలలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు నిర్ధారించబడిందని, కనుక దీని కొనసాగింపుగా ఐఎంఎంటితో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు.

సింగరేణి ప్రాంతంలో 14 రకాల ఖనిజాల ఉనికి కనుగొనబడిందని, వీటిలో లాంథనం, సీరియమ్, ప్రసియోడీమియం వంటి 6 రకాల లైట్ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, అలాగే ఇట్రియం, స్కాండియం, డిస్ప్రోజియం వంటి 8 రకాల హెవీ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికిని కనుగొన్నామని తెలిపారు. వీటిపై ఇంకా సంపూర్ణ పరిశీలన, విశ్లేషణ, ఉత్పత్తి ప్రక్రియ వంటి అంశాలను ఐఎంఎంటి సంస్థ ద్వారా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆస్ట్రేలియాతో కూడా కీలక ఖనిజాల ఉత్పత్తికి సంబంధించి అవగాహనకు వచ్చామని, దీనిలో కూడా ఐఎంఎంటి సేవలు వినియోగించే అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశీయంగా కీలక ఖనిజాల ఉత్పత్తి రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో సింగరేణి సంస్థ కూడా తన వంతుగా కొన్ని బ్లాకులను చేపట్టడానికి సర్వసన్నద్ధమై ఉందని తెలియజేశారు. ఈ ఒప్పంద సమావేశంలో పాల్గొన్న సి ఎస్ ఐ ఆర్ - ఐఎంఎంటి డైరెక్టర్ రామానుజ్ నారాయణ్ మాట్లాడుతూ సింగరేణితో కుదిరిన ఈ ఒప్పందం ఒక గొప్ప లక్ష్య సాధనకు శ్రీకారం అని పేర్కొంటూ ఒప్పంద పత్రాలపై సి ఎస్ ఐ ఆర్ - ఐఎంఎంటి చీఫ్ సైంటిస్ట్ మరియు హైడ్రో మరియు ఎలక్ట్రో మెటలర్జీ శాఖ హెడ్ డాక్టర్ కాళీ సంజయ్, సింగరేణి సంస్థ నుండి జనరల్ మేనేజర్ ఎక్స్ప్లోరేషన్ బి.శ్రీనివాస్, జనరల్ మేనేజర్ బీడీ అండ్ ఎస్.పి వి.రామదాసు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్. వి. సూర్యనారాయణ, నైనీ జీఎం సుజయ్ మజుందార్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య వ్యక్తులతో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సమావేశం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



కార్మిక శాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి గురువారం హైదరాబాద్ విద్యానగర్ లోనీ యన్ ఎస్ టి ఐ కేంద్రంలో రాష్ట్రంలోని ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపల్ లతో ఏర్పాటు చేసిన ముఖ్య సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ మంత్రిగా పదవి చెప్పట్టిన అనంతరం మొదటి సమావేశంలో పాల్గొనట్లు తెలిపారు. వివేక్ వెంకటస్వామి తండ్రి స్వర్గీయ వెంకటస్వామి కార్మిక శాఖ మంత్రిగా సేవలు అందించారని తను పని చేసిన సమయంలో ఐ టీ ఐ సెక్టార్ మీద దృష్టి పెట్టారనీ గుర్తుచేశారు. పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకోవచ్చేందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అలాగే కాంగ్రెస్ పెద్దలు ఈ అవకాశం కల్పించడం సంతోషంగా ఉందని అందుకు ప్రభుత్వానికి కృత్ఞతలు తెలిపారు. ఇప్పుడు అందుబాటులో 65 ఐటీఐ ఇన్స్టిట్యూట్స్ ఉన్నాయి అని వాటి సంఖ్య మరింత పెంచే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిపారు. ఐ టీ ఐ అత్యాధునిక నూతన టెక్నాలజీతో అప్గ్రేడ్ చేయాలనీ పిలుపునిచ్చారు. తెలంగాణా లో ఉన్న ఐటిఐ ఇన్స్టిట్యూట్స్ అన్నీ కూడా దేశంలోనే నెంబర్ వన్ కావాలనీ అందుకోసం అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమల అధ్యక్షుడిగా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాల కోసం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎప్పుడు ముందు ఉంటారన్నారు.ఐటిఐలో ఎక్కువ అడ్మిషన్స్ అయ్యేలాగా ప్రిన్సిపాల్స్ దృష్టి పెట్టాలనీ రాష్ట్రం నుండి ప్రపంచ నలుమూలలకు మన విద్యార్థులను విస్తరింపజేయాలన్నారు.ఐటిఐలలో ఫాకల్టీ పెంచేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు మంచి స్కిల్స్ నేర్పించేలా వారికి ఉద్యోగ అవకాశాలు వచ్చేలాగా ఆ స్కిల్స్ ఉండాలని పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా మందమర్రి లాంటి ఐ టీ ఐ ఇన్స్టిట్యూట్ లలో సరైన సౌకర్యాలు లేవని తక్షణమే అవసరమై సౌకర్యాలు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్ని ఐ టీ ఐ ఇన్స్టిట్యూట్స్ ని విజిట్ చేస్తాననీ అన్నారు. కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు వచ్చే విధంగా కృషి చేస్తాననీ ప్రస్తుతం మరింత స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహించేందుకు 4000 కోట్లు బడ్జెట్ కావాల్సి ఉందని తెలిపారు. ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు తెచ్చే విధంగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.

# వినువీధిలో విగతజీవులై..

మొదటిపేజీ తరువాయి..

ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గురైన విమానం వైడ్‌బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. సుదూర ప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీగా ఉండటంతో.. ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. విమాన కూలిన విషయం తెలియగానే ఫైర్ ఇంజిన్లు ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఆ విమానంలో ఉన్నట్లు ఏబీపీ పత్రిక పేర్కొంది. ఈ ప్రమాదం విషయం తెలియడంతో కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఘటనా స్థలానికి బయల్దేరారు. కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి తెలుసుకొన్నారు. ఈ ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. విమానానికి కెప్టెన్‌గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్ వ్యవహరించినట్లు పేర్కొంది. సుమిత్‌కు ఎల్‌టీసీగా 8,200 గంటలు, కోపైలట్‌కు 1,100 గంటల అనుభవం ఉన్నట్లు వెల్లడించింది. ఏటీసీ నుంచి వచ్చిన సమాచారం మేరకు ఈ విమానం రన్‌వే 23 నుంచి గాల్లోకి ఎగిరినట్లు తెలిపింది. కొద్ది సేపటికే ఆ ఎయిర్ క్రాఫ్ట్ నుంచి ఏటీసీకి మేడేకాల్ (అత్యవసర కాల్) వచ్చిందని వెల్లడించింది. ఆ తర్వాత కూలిపోయినట్లు పేర్కొంది. ఈ ప్రమాదంపై సమాచారం కోసం హాట్‌లైన్ నెంబర్ 1800 5691 444 ఏర్పాటు చేసినట్లు తెలిపింది. తమ సామాజిక మాధ్యమం, ఎయిర్‌ఇండియా వెబ్‌సైట్‌లో కూడా ప్రమాద వివరాలు, అప్‌డేట్లు ఉంటాయని పేర్కొంది. ప్రమాదం జరిగిన వెంటనే తదుపరి ప్రకటన వెలువడే వరకు అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ఫ్లైట్ ఆపరేషన్స్‌ను సస్పెండ్ చేశారు.

# డ్రీమ్‌లైనర్ విమానాల భద్రతపై అనుమానాలు

మొదటిపేజీ తరువాయి..

పదార్థాలను విని యోగిస్తున్నట్లు- ఎఫ్ఏఏ గుర్తించింది. 787 డ్రీమ్‌లైనర్ ఉత్పత్తిలో బోయింగ్ అనేక సమస్యలను ఎదుర్కొంది. ప్రధాన సమస్యల్లో ఒకటి దాని సరఫరా గొలుసు, ఉత్పత్తి ప్రక్రియలో జాప్యం. అలాగే, బోయింగ్ విమానం ఈ మోడల్‌లోని భాగాలకు నాణ్యత నియంత్రణ లేదని తేలింది. దాంతో భద్రతా సమస్యలను లేవనెత్తింది. భద్రతా సమస్యల కారణంగా, విమానం భద్రత, నాణ్యతను ప్రశ్నించిన నియంత్రణ సంస్థల నుంచి బోయింగ్ దర్యాప్తులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ వివాదాలు బోయింగ్‌కు ఆర్థిక నష్టాలను తీసుకువచ్చాయి. అదే సమయంలో కంపెనీ ప్రతిష్ఠను సైతం ప్రభావితం చేశాయి. బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ జెట్ చుట్టూ ఉన్న వివాదం విమానయాన పరిశ్రమలో నాణ్యత నియంత్రణ, ఉత్పత్తి ప్రక్రియల ప్రాముఖ్యతను హైలైట్ చేసింది. బోయింగ్ ఈ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంది. కానీ, వివాదం కంపెనీ ప్రతిష్ట, ఆర్థిక పరిస్థితులను దెబ్బతీసింది.

# కూతరు కోసం లండన్ బయల్దేరిన రూపానీ

మొదటిపేజీ తరువాయి..

చర్యలు కొనసాగుతోన్నాయి. ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరే అన్ని విమానాలను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ఎయిర్ పోర్టు అధికారులు ప్రకటించారు. ఇంకోవైపు ఈ విమానంలో ప్రయాణిస్తున్న గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ మరణించారు. ఆయన కుమార్తె లండన్‌లో నివసిస్తుంది. ఈ నేపథ్యలంలో ఆమె వద్దకు వెళ్లేందుకు ఆయన లండన్ ప్రయాణమయ్యారు. ఇక ఆయన భార్య అంజలి రూపానీ లండన్‌లో ఉన్నారు. ఆమెను తీసుకు వచ్చేందుకు ఆయన లండన్ పయనమైనట్లు- విజయ్ రూపానీ కుటుంబ సభ్యులు వివరించారు. ఈ విమానంలో ఆయన పేరుతో ఒక టికెట్ తొలుత నెట్టింట వైరల్‌గా మారింది. అందులో బోర్డింగ్ సమయం మధ్యాహ్నం 12.10 గంటలుగా ఉంది. ఆయన విమానం ఎక్కినట్లు నిర్ధరించే ప్యాసింజర్ జాబితాలోనూ రూపానీ పేరు ఉంది. లండన్‌లో ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు విజయ్ రూపానీ ఈవిమానంలో ప్రయాణానికిబుక్ చేసుకున్నట్లు స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. అయితే, ఆయన పరిస్థితి ఎలా ఉన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు. భాజపాకు చెందిన విజయ్ రామ్‌నిక్ లాల్‌భాయ్ రూపానీ 2016 నుంచి 2021 వరకు రెండు సార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కాగా.. చిన్న కుమారుడు పూజిత్ ఓ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను

మొదటిపేజీ తరువాయి..

ఇండియన్ సూల్ ఆఫ్ మైన్స్ సహకారం తీసుకోవాలని భావిస్తున్నదని తెలిపారు.

**వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను!**

వచ్చే ఎన్నికల్లో తాను ఇక పోటీచేయబోనని, ఇదే తన ఆఖరి టర్మ్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో కొద్దిసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా రాజకీయాల గురించి ప్రస్తావిస్తూ ఇప్పుడు తనకు 62 ఏండ్ల వయసని, ఇక వచ్చే ఎన్నికల్లో తాను ఇక పోటీచేయ బోనని, ఇదే తన ఆఖరి టర్మ్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో కొద్దిసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా రాజకీయాల గురించి ప్రస్తావిస్తూ.. ఇప్పుడు తనకు 62 ఏండ్ల వయసని, ఇక రాబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పోటీచేయబోనని చెప్పారు.ఇప్పటివరకు తాను ఏడు పర్యాయలు వరుసగా చట్టసభలకు ఎన్నికవుతూ వచ్చానని గుర్తు చేశారు.కాగా, ఢిల్లీ పర్యటనలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ), ఎన్డీఎస్ఏ అధికారులతో భేటీ అయ్యారు. చెప్పారు. ఇప్పటివరకు తాను ఏడు పర్యాయాలు వరుసగా చట్టసభలకు ఎన్నికవుతూవచ్చానని గుర్తుచేశారు. కాగా,ఢిల్లీపర్యటనలోఉత్తమ్‌కుమార్ రెడ్డి కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ), ఎన్డీఎస్ఏ అధికారులతో భేటీ అయ్యారు.

# మెడికల్ కాలేజీ హాస్టల్‌పై కూలిన విమానం

మొదటిపేజీ తరువాయి..

భవనాలపై పడ్డాయి. దీంతో భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో ఐదుగురు విద్యార్థులు చనిపోయినట్లు ఓ ఆంగ్ల మీడియా ఛానల్ పేర్కొంది. కనీసం పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. మృతి చెందిన వారిలో నలుగురు అండర్ ఎంబీబీఎస్, ఒక పీజీ విద్యార్థి ఉన్నారు. ప్రమాదం జరిగిన నిమిషాల్లో సహాయక సిబ్బంది అక్కడికి చేరుకోవడంతో పలువురిని సురక్షితంగా బయటకు తీశారు. విద్యార్థుల భోజనాలు చేస్తున్నప్పుడు ఈ ఘటన చోటు చేసుకోవడంతో మెస్‌లో ప్లేట్లు, ఆహారం చిందరవందరగా పడిన దృశ్యాలు వైరల్‌గా మరాయి. ప్రస్తుతం మూడు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. వడోదర నుంచి మరో రెండు బృందాలను ఇక్కడికి తరలిస్తున్నారు. ప్రమాదస్థలి నుంచి అహ్మదాబాద్ సివిల్ ఆస్పత్రి వరకు గ్రీన్‌కారిడార్‌ను ఏర్పాటు చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శుక్రవారం 13-6-2025





## కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పై బైక్ ర్యాలీ

### జనసేన అసెంబ్లీ ఇన్ ఛార్జ్ ఇమ్మడి కాశీనాధ్

నీలగిరి వార్త జూన్ 11 ప్రతినిధి తిప్పన బోయిన మల్లికార్జున :



మార్కాపురం ఏడాది క్రితం జూన్ 12వ తేదీన రాష్ట్రంలో రాక్షస పాలన పోయి ఎన్డీఏ కూటమి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, కొణిదల పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఉదయం 09:00 గంటలకు భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మార్కాపురం నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం ఒక ప్రకటన లో తెలిపారు. మార్కాపురం పట్టణం తర్లుపాడు రోడ్డులో గల శ్రీ అల్లూరి పోలేరమ్మతల్లి దేవస్థానం నుంచి సప్తగిరి లాడ్జ్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించబడునని, ఈ బైక్ ర్యాలీకి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆదేశాల మేరకు మార్కాపురం నియోజకవర్గం నుండి ఎన్డీఏ కూటమిలో భాగంగా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రతి ఒక్కరూ తమ బైకులతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది.

## అల్లోపతి, హెూమియోపతివైద్య సేవలకు శ్రీ క్లినిక్

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు



కే కోటపాడు, నీలగిరి వార్త ప్రతినిధి

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అస్తం ప్రతినిధి,ప్రజలకు అల్లోపతి మరియు హెూమియోపతి వైద్యం అందించేందుకు శ్రీ క్లినిక్ ప్రారంభించినందుకు చాలా ఆనందంగా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు అన్నారు. గురువారము కే కోటపాడు బత్తివానిపాలెం దగ్గరలో శ్రీ క్లినిక్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొని క్లినిక్ ను ప్రారంభించారు. ఇందులో భాగంగా అప్పలనాయుడును శ్రీ క్లినిక్ అధినేత డాక్టర్ అరవింద్ శాలువాతో మర్యాదపూర్వకంగా సత్కరించారు. డాక్టర్ అరవింద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి అందుబాటు ధరలు తో మరియు సేవా దృక్పథంతో తగిన వైద్యం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ ఎర్రంశెట్టి భవాని, తెలుగుదేశం పార్టీ నాయకులు జూరెడ్డి రాము, పూడి నారాయణమూర్తి, పూడి శ్రీనివాసరావు, పైలా నారాయణ మూర్తి, కన్నూరు సూర్యనారాయణ, బండారు ప్రసాద్, దొగ్గ ఉమాశంకర్, పూడి నారాయణమూర్తి, ఎర్రంశెట్టి గురయ్యా, బొడ్డు శ్రీనివాసరావు, ఈర్లె రమేష్, పాల్గొన్నారు.

## కళాసీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### ఏఐటీయూసీ నేత కోన డిమాండ్




అనకాపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

సెంటర్ వేరే హౌసింగ్ కార్పొరేషన్ (సీ డబ్ల్యూసి )కళాసీలకు పిఎఫ్,ఇ ఎస్ఐతో కూడిన సంక్షేమ బోర్డు ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర సీ డబ్ల్యూ సీ కళాసీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనకాపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు కోన లక్ష్మణ్ డిమాండ్ చేశారు.గురువారం అనకాపల్లి మండలం లోని కొత్తూరు గ్రామంలో ఏఐటీయూసీ జాతీయ సమితి పిలుపు మేరకు విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు మద్దతుగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిశాఖ ఉక్కు కర్మగారంలో తొలగించిన 2500 మంది కార్మికులను తక్షణమే విధుల్లో కి తీసుకోవాలని,విశాఖ ఉక్కు కర్మాగారానికి సొంత నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రైవేట్ పరం చేసే విధానాన్ని విడనాడాలని లేని పక్షాన ఏఐటి యు సి ఆధ్వర్యంలో మరిన్ని పోరాటాలకి శ్రీకారం చుడతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సీ డబ్ల్యూ సీ సంఘం నాయకులు బోండా నూకరాజు, ఏడువాకుల రమణ, జద్యం అప్పారావు,సీ హెచ్. వీర అప్పారావు, పాల్గొన్నారు.

## మెర్జి విధానం వల్ల విద్య ప్రమాణాలు మెరుగు

### విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన సర్పంచ్

ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి



అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్ మండలం, దారెల పంచాయితి కి చెందిన గన్నెడ, పెద్దపేట స్కూల్స్ సర్పంచ్ పాండురంగస్వామి సందర్శించారు . అనంతరం పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ మెర్జి విధానం వల్ల విద్య ప్రమాణాలు మెరుగుపడుతాయని, విద్యార్థులకు ఒత్తిడి లేకుండా, పుస్తకాలు బరువు లేకుండా ఒక పుస్తకం లో తెలుగు- ఇంగ్లీష్ సబ్జెక్టులు, గణితం- సైన్స్ సబ్జెక్టులు ఒక పుస్తకంలో పెట్టడం వల్ల విద్యార్థు లకు పుస్తకాల బరువు తగ్గడమే కాకుండా చదువుకోవడానికి కూడా సులువుగా ఉంటుందని, అలాగే నేటినుంచి మధ్యాహ్న భోజన పథకంలో బాగంగా పిల్లలకు సన్న బియ్యంతో భోజనం ఉంటుందని, ఈ సదుపాయాలన్నీ కూటమి ప్రభుత్వం యొక్క చలవేనని చెప్పారు. కార్యక్రమంలో ఎం.పీ.టీ.సీ మలిఖర్జున్, పెస సభ్యులు సిద్దు, సి.ఆర్టీ.పి సూర్యనారాయణ పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగాలకు ఎంపికైన నేతాజీ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు...

మార్కాపురం జూన్ 12, నీలగిరి వార్త ప్రతినిధి తిప్పన బోయిన మల్లికార్జున :



భారతీయ స్టేట్ బ్యాంక్ ( ఎస్ బి ఐ ) వారు బుధవారం రాత్రి విడుదల చేసిన క్లర్క్ ఉద్యోగాల తుది ఫలితాలలో మార్కాపురం పట్టణం లోని నేతాజీ ఇన్స్టిట్యూట్ అఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ ( ఎన్ ఐ సి ఈ ) నందు శిక్షణ పొందిన గోళ్ళ లక్ష్మి వెంకట రాకేష్ ( రోల్ నంబర్ : 3321003331 ) క్లర్క్ ఉద్యోగానికి మరియు మేడిగ గణేష్ కుమార్ ( రోల్ నంబర్ :1191000802 ) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు లోకల్ బ్యాంక్ ఆఫీసర్ ( ఎల్ బి ఓ ) ఉద్యోగానికి ఎంపికైనట్లు సంస్థ గౌరవ సలహా దారులు కాశిరెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. వీరిలో గణేష్ కుమార్ నాన్ మ్యాథ్స్ విద్యార్థి అయినప్పటికీ బ్యాంక్ మేనేజర్ స్థాయి ఉద్యోగం సాధించడం విశేషం.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగం సాధించిన అభ్యర్థులకు కు ఇన్స్టిట్యూట్ అధ్యాపక బృందం తారకబ్రహ్మం, బద్వేలి వెంకట శేషులు, గౌతమ్, ఫణికుమార్, ఫణింద్ర రెడ్డి, వీరభద్రారెడ్డి, రమణారెడ్డి,రాజశేఖర్ విజేతలకు అభినందనలు తెలిపారు.

# అపరిశుభ్రత నిలయాలు ఈ ధాభాలు?

- తిను బండారాలపై వాలుతున్న ఈగలు!
- ఇబ్బంది పడుతున్న వినియోగదారులు!
- పట్టించుకోని కొద్దిసేపు ఈ అధికారులు!
- చోద్యం చూస్తున్న మండల స్థాయి అధికారులు?

చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

మండలంలో ఉన్న దాబాలు నిలయంగా మారాయి. దాబాలకు వెళ్లిన వినియోగదారులకు దోమలు ఈగలు స్వాగతం పలుకుతున్నాయి. దీంతో వినియోగదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని అప్పలరాజుపురం లో గల దాబాలో ఈగలు స్వైర విహారం చేస్తూ వినియోగదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. టేబుల్ లపై ఈగలు వాలుతూ తినుబండారులపై మోగుతున్న నిర్వాహకులు స్పందించకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. వాస్తవంగా దాబాలలో టేబుల్లు పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా ఈగలు దోమలు వాలకుండా తగిన ఏర్పాట్లు చేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ నిర్వాహకులు పట్టించుకోవడంతో వినియోగదారులు దాబాలకు వెళ్లి కూర్చుంటే తినుబండారులపై ఈగలు వాలుతూ వినియోగదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఈ ఈగలు వాలడంపై వినియోగదారులు నిర్వాహకులను అడిగితే పరిశు



భ్రం చేస్తున్నాం అవి వాలితే మాకేంటి మేమేమి చేయగలము మీకు తెలిసిందే కదా అంటూ సమాధానం ఇవ్వడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు స్పందించి దాబాలలో



పరిశుభ్రమైన వాతావరణ కల్పించినందుకు కాకుండా వినియోగదారులకు నాన్న మైన ఆహారం అందించడంతోపాటు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని ఈ ప్రాంతాలు కోరుతున్నారు.

## కూటమి నాయకుల తొలి ఏడాది పండుగ సంబరాలు



చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

టిడిపి, జనసేన, బిజెపి ల కూటమి పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు కార్యాలయంలో గురువారం తొలి ఏడాది పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధి పై కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని తెలియజేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి నాయకులు పనిచేస్తున్నట్లు తెలియజేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు సూపర్ సిక్స్ పథకాల్లో భాగమైన సామాజిక పింఛన్లు పంపిణీ, తల్లికి వందనం, ఎన్టీఆర్ రైతు భరోసా తదితర సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కూటమి నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఏపీ తెలుగు రైతు అధ్యక్షుడు, గోవాడ సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లు నాయుడు, మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కనిశెట్టి మత్స్య రాజు, బొడ్డేడ నాగ గంగాధర్, సకురు కోటేశ్వరరావు, దేవరపల్లి వెంకట అప్పారావు, ఎలకా మల్లిబాబు, బ్రాహ్మణ సంఘం నేతలు విస్సు, కూటమి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## విశాఖ డైరీలో కార్మికులకు కనీస వేతనం చట్టం అమలు చేయాలి



చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

విశాఖ డైరీలో పాల కేంద్రాల వద్ద సుమారు 40 సంవత్సరాల నుండి పని చేస్తున్న కార్యదర్శులు, సహాయకుల (హెల్పర్ల)కు కనీస వేతనం చట్టం అమలు చేయాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో గురువారం కార్మికులు గాంధీ నగరం పాలకేంద్ర0 నుంచి ర్యాలీగా వచ్చి కొత్తూరు జంక్షన్ లో మానవ హారం చేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో చోడవరం తహసీల్దార్ కు వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక నాయకుడు రెడ్డిపల్లి మాట్లాడుతూ విశాఖ డైరీ యాజమాన్యం పాల కేంద్రాల్లో పనిచేస్తున్న కార్యదర్శులు మరియు హెల్పర్లకు కనీస వేతన చట్టం అమలు చేయకుండా కార్మికుల శ్రమనూ దోచుకుంటున్నారని తెలిపారు. విశాఖ డైరీ యాజమాన్యం పైన చట్టపరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. డైరీ పాలకేంద్రాల్లో పనిచేస్తున్న కార్మికులకు ఈ.ఎస్.ఐ. అమలు చేయాలని, గతంలో పనిచేసిన కార్మికులను అక్రమంగా తొలగించారని, వాళ్లను విధుల్లోకి తీసుకోవాలని, గ్రాట్యుటి మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ అనకాపల్లి జిల్లా కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి ఆధ్వర్యంలో మండల రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. విశాఖ డైరీ కార్మికులు శ్రమ దోపిడీ మీద ఉన్నతాధికారులతో విచారణ చేపట్టి, డైరీ యాజమాన్యం, పాలకవర్గం పైన చర్యలు తీ సుకోవాలని కోరుతున్నారు. గంగుపాము కనకారావు, దాడి రామారావు, బోడ్డెడ ప్రసాద్, తలారి సంతోష్, కార్మికులు పాల్గొన్నారు.

## మహిళకు వైద్యం కోసం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి చేయూత

మార్కాపురం నీలగిరి వార్త జూన్ 12, ప్రతినిధి తిప్పన బోయిన మల్లికార్జున :

మార్కాపురం పట్టణంలో ఒక వృద్ధురాలు ఆరోగ్య సమస్యల తో బాధపడుతుండగా, ఆమె శాసనసభ్యులైన కందుల నారాయణరెడ్డి ని స్వయంగా తన నివాసంలో కలిసింది. తన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని తెలిపిన ఆమెకు ఎమ్మెల్యే నారాయణరెడ్డి మానవతా దృక్పథంతో స్పందించారు. వృద్ధురాలి సమస్యను గమనించిన ఎమ్మెల్యే, ఆమెను ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జిజిహెచ్)లో చేర్పించాలని ఆసుపత్రి సిబ్బందికి ఫోన్ ద్వారా తెలియజేశారు. వెంటనే సిఫారసు లేఖను అందించి, ఆమెకు అవసరమైన అన్ని వైద్య సహాయాలను అందజేయాలని సూచించారు. అంతే కాదు, "మీకు ఎలాంటి అవసరం వచ్చినా ఎప్పుడైనా నన్ను సంప్రదించండి" అని ఎమ్మెల్యే ధైర్యం చెప్పి తన మొబైల్ నెంబర్ తో పాటు తన వ్యక్తిగత సహాయకుడి (పిఏ) ఫోన్



నెంబర్ కూడా అందజేశారు. "ప్రజలకు సేవ చేయడమే నా కర్తవ్యం, ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## చోడవరం కార్యదర్శిగా శ్రీనివాసరావు



చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

చోడవరం మేజర్ పంచాయతీ కార్యదర్శి గా శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు.చోడవరం మేజర్ పంచాయతీ కార్యదర్శిగా కె.శ్రీనివాసరావును ఉన్నతాధికారులను నియమించడంతో గురువారం ఆయన భాధ్యతలు చేపట్టారు. సబ్బవరం నుండి బదిలీపై వచ్చినట్లు తెలిపారు. గతంలో గాంధీ గ్రామ పంచాయతీలో కార్యదర్శిగా పనిచేసినట్లు తెలియజేశారు.

## డిప్యూటీ ఎంపీడీవోగా చంద్రశేఖర రావు



చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

చీడి కాడ డిప్యూటీ ఎంపీడీవోగా చంద్రశేఖర రావు బాధితులు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీల ప్రక్రియలో భాగంగా చంద్ర శేఖర రావును చీడికాడ బదిలీ చేయడంతో ఆయన గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయనకు పంచాయతీ కార్యదర్శులు పుష్పగుచ్చాలు ఇచ్చి లాంఛనంగా స్వాగతం పలికారు.

## విద్యార్థులకు అక్షరాభ్యాసం



చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అక్షరభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలు పున ప్రారంభం సందర్భంగా మండలంలోని తంగుడు బిల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయుడు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వాహనాలను తనిఖీ చేసిన రవాణా అధికారి శ్రీనివాస్ రెడ్డి

**నాలుగు కార్లు రెండు స్కూల్ బస్సులను సీజింగ్ చేసిన రవాణా అధికారి..**

**విద్యాసంస్థల అధికారులు నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు..**

**ప్రతి విద్యా సంస్థ యొక్క వాహనాలను ఫిట్నెస్కు తీసుకురావాలి...**







ఉమ్మడి జిల్లా ప్రతిని ధి రాజ్..

కామారెడ్డి పట్టణ కేంద్రంలో గురువారం రోజున రవాణా అధికారి కె శ్రీనివాస్ రెడ్డి వాహనాలను తనిఖీ చేయగా నాలుగు కార్లు మరియు రెండు స్కూల్ బస్సులను సీజ్ చేయడం జరిగిందని కే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పాఠశాలలు ప్రారంభం అవుతున్న సందర్భముగా గత 15 రోజుల క్రితమే రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు విద్యాసంస్థలకు సంబంధించిన వాహనాలను మరియు డ్రైవర్లకు వారి వారి స్కూల్లో వాహనాలపై పెండింగ్ ఉన్నటువంటి చార్జీలను మరియు వాహనాల ఫిట్నెస్లను చేయించుకోవాలని తెలిపారు. డ్రైవర్లు కూడా వారి యొక్క ఆరోగ్యం కు సంబంధించిన డాక్టర్ సర్టిఫికెట్లను కూడా జతచేయాలని తెలిపారు.

ముఖ్యంగా ప్రతి విద్యా సంస్థకు సంబంధించినటువంటి స్కూల్ బస్సులు మరియు మరియు ఇతర వాహనాలు ఫిట్నెస్ కు తీసుకురావాలని లేనిచో స్కూల్ యాజమాన్యంపై మరియు అలాగే డ్రైవర్లపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని రవాణా అధికారి కే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వాహనాల తనిఖీలు భాగంగా జె శ్రీనివాస్. నాగలక్ష్మి. కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి నియోజకవర్గం రాజంపేట మండలం బస్వన్నపల్లి గ్రామానికి చెందిన తాత సిద్ది రాములు (50) మనవడు శ్రేయాంక్ (04) వెళ్తున్న వాహనాన్ని బస్సు ఢీకొట్టడంతో అక్కడి కక్కడే మృతి చెందడం జరిగింగి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ బస్వన్నపల్లి గ్రామంలో గల సిద్ది రాములు %ు% శ్రేయాంక్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చి, ఆర్థిక సహాయం అందిచడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవడం చాల బాధాకరం అని అన్నారు. చనిపోయిన వారి కుటుంబసభ్యులకు ప్రభుత్వం తరపున నుండి పరిహారం అందేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోర్టు తీర్పును స్వాగతించిన తెలంగాణ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వకుజాత గుప్తా



నీలగిరి వార్త:-

ఆర్యవైశ్య మహాసభకు కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతించిన కల్వసజాత గుప్తా. ఆర్యవైశ్య మహాసభకు ప్రతి రెండేళ్ల కలెక్షన్లు పెడితే ఇప్పటి వరకు ఆరు సార్లు అయ్యేవని కానీ ఇప్పటివరకు ఎలక్షన్స్ కాలేవని బంధువులను ఈ సి మెంబర్లుగా నియమించుకుని మహాసభ ఇష్ట రాజ్యాంగ తయారు చేశారని.ఇప్పుడు కోర్టు ఇచ్చిన తీర్పుతో అన్ని సవ్యంగా సాగుతాయని కాల్వ సుజాత గుర్తు తెలియజేయడం జరిగింది.

## రాజన్న ఆలయ 15 రోజుల హుండీ ఆదాయం



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రూ.86 లక్షల 85 వేల 3 వందల ఏడు రూపాయలు.
(86,85,307 రూపాయలు)బంగారం: 83 గ్రాములు
వెండి: 05 కిలోల 500 గ్రాములు
హుండీ లెక్కింపు నందు కార్యనిర్వహణాధికారి శ్రీ వినోద్హెచ్సీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ ఏఈఓలు పర్యవేక్షకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.ఎస్పీఎఫ్ మరియు హోమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు.ఇట్టి హుండీ కౌంటింగ్ నందు శ్రీ రాజ రాజేశ్వర సేవా సమితి వారు పాల్గొన్నారు.



## జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో నూతన బిజెపి కమిటీ





నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నలం చిన్న రాజులు ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి బిజెపి పట్టణ నూతన కమిటీ పోచమ్మ ఆలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణ అధ్యక్షులుగా అగల్ దివిటి, రాజేష్ ఉపాధ్యక్షులుగా1, వంగపల్లి, కాశీనాథ్ 2, పులి, రమేష్ 3, అల్లం, స్వరూప 4, జనముల, పోచయ్య జనరల్ సెక్రెటరీలుగా 1, కుచులకంటి,శంకర్ నాయి 2,పద్మ,శ్రీను సెక్రటరీ లుగా 1 బంజపల్లి శివకుమార్2, మామిడి,రమేష్ 3,బత్తిని,పద్మ 4,అల్లం,పందరి5.కోశాధికారిగా అగల్ దివిటి, గజనంద్ని ఎన్నుకోవడం జరిగింది.తదనంతరం ఎల్లారెడ్డి పోచమ్మ ఆలయంలో మొక్కలు నాటడం జరిగింది. మోదీ గారి పాలన 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు మాట్లాడుతూ సంకల్ప సభ కార్యక్రమం లో బాగంగా పేదలకు సేవ అణగారిన వర్గాలకు గౌరవం ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నాలుగు కోట్ల కు పైగా ఇండ్ల నిర్మాణం 15 కోట్లకు పైగా గ్రామీణ కుటుంబాలకు హర్ గర్ జల్ యోజన ద్వారా నల్ల కనెక్షన్స్ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా 51 కోట్లకు పైగా ప్రజలకు భీమ . ప్రధానమంత్రి కిసాన్ సమ్మన్ నిది ద్వారా రైతులకు 6000 ఆర్థిక సహాయం 3.7 లక్షల కోట్లు పంపిణీ .లితదనంతరం నూతనంగా ఎన్నికైన వారిని శాలువాతో సన్మానించడం జరిగింది వచ్చే మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్త సైనికులు వలె పనిచేసి మున్సిపాలిటీ కైవసం చేసుకోవాలని చెప్పారు ఈసారి మున్సిపాలిటీలో ఎగరబోయేది కాషాయం జండా అని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేస్తున్న పైడి ఎల్లారెడ్డి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

డాఎం శ్రీ పైడి ఎల్లారెడ్డి తన సొంత ఖర్చు అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలకు పెయింట్ మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామస్తులు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ శాస్త్రవేత్త డాఎం శ్రీ పైడి ఎల్లారెడ్డి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, విశిష్ట అతిథులుగా డిఈఓ రాజు పాల్గొనడం జరిగింది. ఎల్లారెడ్డి నియోజక వర్గం సదాశివనగర్ మండలం అడ్లూరు ఎలారెడ్డి గ్రామం ఎస్సీ వాడలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పిల్లలకు అసౌకర్యంగా ఉండడం గమనించిన డాఎం శ్రీ పైడి ఎల్లారెడ్డి తన సొంత ఖర్చు తో పాఠశాలకు పెయింట్ వేయించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా డాఎం శ్రీ పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ నేను ఒక ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఈరోజు సైంటిస్ట్గా ఎన్నో దేశాలకు నేను సేవలందిస్తున్నాను. కామారెడ్డి జిల్లాల్లో ఎన్నో ప్రభుత్వ పాఠశాలలు మూగబోయి ఉన్న కారణంగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి నా లక్ష్యంగా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలని నా యొక్క ఆశయం కారణంగా ఈరోజు ఎన్నో ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాను. రాబోయే రోజుల్లో కూడా నా సేవలందిస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

## నేటితో ముగిసిన జిల్లాలోని పోలీసుల బదిలీల ప్రక్రియ

**బాధ్యతతో, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి**

**జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ సబ్ డివిజన్ల పరిధిలో పని చేస్తున్న సివిల్ హెడ్ కానిస్టేబుల్స్ మరియు అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ల (ఏఎస్సైలు) బదిలీల ప్రక్రియను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తేది: 12-06-2025 న నిర్వహించడం జరిగింది.ఈ బదిలీలను అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్స్ పై, పూర్తిగా పారదర్శకంగా కౌన్సిలింగ్ పద్ధతిలో చేపట్టారు. నాలుగు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన హెడ్ కానిస్టేబుల్స్, మూడు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఏఎస్సైల బదిలీల్లో వారి విల్లింగ్ స్టేషన్లు, సీనియారిటీ, దంపతుల సేవలు (స్పౌస్), ఆరోగ్య పరిస్థితులు, సర్వీస్ రికార్డులు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "హెడ్ కానిస్టేబుల్స్ మరియు ఏఎస్సైలు తమ విధుల్లో క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీతో వ్యవహరించాలి. ప్రజలకు విశ్వాసాన్ని కలిగించేలా, నైపుణ్యాన్ని మెరుగుపరచుకుంటూ బాధ్యతా యుతంగా విధులు నిర్వహించాలి. ఇటువంటి సమగ్రమైన పని తీరుతోనే పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వాసం బలపడుతుంది" అని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీ కె. నరసింహారెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీ యాకూబ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, ఆర్ఐలు నవీన్ కుమార్, కృష్ణ, తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యతో ఆర్థిక అసమానతలు దూరం, విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం పెరగాలి




**ప్రభుత్వ వసతులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలి: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..**

**ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాటలో భాగంగా సిరిసిల్లలో విద్యార్థులకు యునిఫామ్స్, పాఠ్య పుస్తకాలు పంపిణీ**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

విద్యతోనే సమాజంలో ఆర్థిక అసమానతలు దూరమవుతాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల పట్టణం గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల యునిఫామ్స్ పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.720 మంది విద్యార్థులకు సామగ్రి పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పుస్తకాలు యునిఫామ్స్ ఇతర సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని ముందుకెళ్లాలని సూచించారు. ప్రతి విద్యార్థి డాక్టర్ ఇంజనీర్ లాయర్ ఇతర ఉన్నత ఉద్యోగాలు తాము ఎంచుకున్న రంగమే లక్ష్యంగా చదవాలని వాటిని సాధించాలని ఆకాంక్షించారు. దీంతో తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మార్చుకునే అవకాశం వస్తుందని వివరించారు. ప్రతి విద్యార్థి పుస్తకాలలోని ప్రతి అంశంపై లోతుగా అధ్యయనం చేయాలని సూచించారు. ప్రతిరోజు జరిగే పాటలకు సంబంధించి అంశాలను స్కూలుకు రాకముందే చదివి వెళ్లాలని, దీంతో ప్రతి అంశంపై సమగ్ర అవగాహన వస్తుందని తెలిపారు.పాఠ్యాంశాలలో అనుమానాలను ఉపాధ్యాయులతో చర్చించి నివృత్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ పాఠశాలలోని విద్యార్థులకు అన్ అకాడమీ ద్వారా ఐఐటి నీట్ తదితర పోటీ పరీక్షలపై శిక్షణ అందించే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పేరెంట్ టీచర్ మీటింగ్లో సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లాలని అలాగే ఎంఈఓ డీఈఓ ఇతర అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. పాఠశాలలో భోజనం తయారు చేసే విభాగంలో కట్టెల పొయ్యిని వెంటనే తొలగించాలని సిలిండర్లపై సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప జిల్లా విద్యాధికారి వినోద్ ప్రధానోపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన పరిష్కారం కొరకు భూభారతి చట్టం: ఎమ్మార్వో ప్రేమ్ కుమార్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి మండలం తిమ్మాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఫిర్యాదులు స్వీకరిస్తున్న తాసిల్దార్ ప్రేమ్ కుమార్ మరియు రెవెన్యూ సిబ్బంది. 20 ఫిర్యాదులు ఇప్పటివరకు వచ్చాయని తాసిల్దార్ ప్రేమ్ కుమార్ తెలియజేయడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాషా అన్న కూతురు వివాహంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ,మాజీ మున్సిపల్ చైర్మన్





నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి పట్టణంలోని 2వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాషా అన్న కూతురు వివాహంలో హాజరైన ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మన్ మారేడి రజిత వెంకటరామిరెడ్డి , ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హాజరై వరుణ్ణి ఆశీర్వదించడం జరిగింది. వారితోపాటు మాజీ జెడ్పిటిసి సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, అజర్, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి శిశు మందిర్ ఘనంగా పునర్ ప్రారంభం





ఉమ్మడి జిల్లా ప్రతినిధి రాజ్..

కామారెడ్డి పట్టణ కేంద్రంలో ప్రారంభమైన శ్రీ సరస్వతి శిశు మందిర్ భగత్ సింగ్ నగర్ పాఠశాల వేసవి సెలవుల తర్వాత 12/6/2025 రోజున విద్యార్థులకు తిలకం దిద్ది హారతి ఇచ్చి భరత మాత ఫోటోకు నమస్కరించి విద్యార్థులను మతాజిలు ఆహ్వానించారు తదనంతరం సరస్వతి పూజా ,హెూమము మరియు ప్రార్థన నిర్వహించి పాఠశాల ను ప్రారంభించారు కార్యక్రమంలో అధ్యక్షులు ముప్పారపు ఆనంద్ ,గరిపల్లి ధనుంజయ్ , మాజీ కౌన్సిలర్ అపర్ణ ఆనంద్, పక్కి శ్రీనివాస్ ,కృష్ణమూర్తి , ప్రదానాచార్యులు శ్యామల మరియు మాతాజిలు విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన మంత్రికి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలా శ్రీనివాస్ రావు



నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి:-

హైదరాబాద్ మినిస్టర్ క్వాటర్స్ లో మిత్రులు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , మాజీ జిల్లాపరిషత్ చైర్మన్ ,ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మన్ కుమార్ గారు తెలంగాణ రాష్ట్ర మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్, పెన్సిల్వార్ శ్రీకాంత్ , కైలాస్ కార్తిక్.

# రైతులకు సబ్సిడీ విత్తనాలు పనిముట్లు పరికరాలు వెంటనే పంపిణీ చేయాలి

### బి ఆర్ ఎస్ పార్టీ నవాబుపేట్ మండల రైతు సంఘం అధ్యక్షులు జగన్ రెడ్డి



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నవబుపేట్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నవబుపేట్ మండల రైతు సంఘం అధ్యక్షులు జగన్ రెడ్డి , ఆధ్వర్యంలో నవబుపేట్ మండల వ్యవసాయ శాఖ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈలి సందర్భంగా రైతు సంఘం అధ్యక్షులు జగన్ రెడ్డి , మాట్లాడుతూ రైతులకు సబ్సిడీ విత్తనాలు మంజూరు చేయాలని అదేవిధంగా సబ్సిడీ పరికరాలు, పనిముట్లు పంపిణీ చేయాలని రైతులకు రైతు భరోసా కింద నిధులు మంజూరు చేయాలని ముఖ్యంగా ఈ వానాకాలంలో రైతులు వేసుకునే పంటలకు సంబంధించిన కల్తీ విత్తనాలు లేకుండా చూడాలని కల్తీ విత్తనాలను అరికట్టాలని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్, రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశం, రైతులు పాల్గొనడం జరిగింది

# యూనిఫార్మ్సను పంపిణీ చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ పై నిబద్ధతతో పని చేస్తుందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, శేరిలింగంపల్లి కార్పొరేటర్ సుజాత నాగేందర్ యాదవ్ సొంత ఖర్చులతో నిర్మించినటువంటి సురభి కాలనీలోని ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత స్కూల్ యూనిఫామ్ లను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు అవసరమని అన్నారు. విద్యార్థులకు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండడానికి సహాయపడతాయని అన్నారు. క్రీడల ద్వారా విద్యార్థులు కొత్త నైపుణ్యాలను నేర్చుకుంటారు మరియు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుంటారని అందుకు తన వంతు సహకారంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సొంత ఖర్చులతో స్పోర్ట్స్ మెటీరియల్ అక్షరాల రూ. 1 లక్ష రూపాయల విలువ గల స్పోర్ట్స్ మెటీరియల్ ను శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పంపిణి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జెడ్ పి హెచ్ ఎస్ హెచ్ఎం రత్న కుమారి, ఇంచార్జి హెచ్ఎం బల్వంత్ రెడ్డి, సురభి కాలనీ ఎంపీపీఎస్ హెచ్ఎం పాండురంగ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, సెంట్రల్ పార్క్ ఫేస్-2 ప్రెసిడెంట్ అరుణ, జనరల్ సెక్రటరీ వేణు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు లక్ష్మి, ఉదయకుమారి, దుర్గా భవాని, సూర్యప్రభ, వీరేశం, కేశవ రెడ్డి, ఆశ్రఫ్, మౌనిక, వనిత, విజయ, మాధవి, పూజిత, మహేశ్వరి, మల్లికాంబ, ధనలక్ష్మి, పద్మావతి, కరుణ, పద్మజ, పద్మకుమార్, విజయ, సిద్ధిరమేశ్వర్, నర్సింలు, స్థానిక మహిళలు లక్ష్మి, జయమ్మ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆర్థిక సహాయం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి విలేజ్, రామయ్య నగర్ తదితర బస్తిల్లో తెల్లవారు జామున 15 సెంటిమెటర్ల రికార్డు స్థాయిలో కురిసిన వర్షంకి ఇళ్లలోకి వరద నీరు చేరడంతో తినడానికి తిండి లేక, తాగడానికి నీరు లేక బాధితులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. విషయం తెలుసుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హుటాహుటిన వరద ముంపు ప్రాంతాన్ని పరిశీలించారు. వరద బాధిత కుటుంబాలకు బియ్యం, సరుకులు, ఇంటి సామాగ్రి కోసం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు చేపడుతున్నామని, అందుకు సాయిశక్తుల కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, రాకేష్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:





బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు ముదిరాజ్ జన్మదినం సందర్భంగా బీబీపెట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది.కామారెడ్డి జిల్లాలో బీసీ సంఘాన్ని స్థాపించి అంచెలంచెలుగా క్షేత్ర స్థాయిలో విస్తృతపరిచేలా మండల కమిటీలు స్థాపించి బీసీల చైతన్యం కోసం పాటుపడుతున్న నీల నాగరాజు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ బానుప్రియ,బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి, విద్యావంతుల వేదిక జాతీయ అధ్యక్షులు డా.నాగరాజ్ గౌడ్,గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సభావత్ వినోద్ నాయక్,ప్రధాన కార్యదర్శి దయాకర్, స్టాఫ్ నర్స్ సుమం గలి,ఉపాధ్యక్షులు నిశాంత్ గౌడ్, రవి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి సొంతింటి కళ కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరింది





### - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు / జూన్ 12 :

ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న పేదవారి సొంతింటి కళ కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరు పట్టణం లోని వీరశైవ ఫంక్షన్ హాల్ లో తాండూరు మండలానికి సంబంధించిన 618 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఇళ్ళు ఉండాలనే స్వప్నం కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిందని అన్నారు.
నేను గెలిచిన రోజు ఆనందం కంటే, ఈ రోజు ఇంత మంది మహిళా సోదరీమణులకు ఒక అన్నలా, తమ్ముడిలా ఇండ్లు ఇస్తున్నానంటే ఇంతకు మించిన ఆనందం వేరొకటి లేద న్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం కట్టిస్తాం అన్నారు ,ఏ ఒక్క ఊళ్ళో కట్టలేరని చెప్పారు. గడిచిన 10 సంవత్సరాలలో ఒక్కరికి కూడా ఇల్లు కట్టించలేదని తెలిపారు. ఇందిరమ్మ లబ్ధిదారులు డబ్బులు ఎవ్వరికి ఇవ్వవద్దని సూచించారు. నాలుగు విడతల్లో రూ.5 లక్షలు అందిస్తాం అన్నారు. సంక్షేమ పథకాలు పేదలకు చేరాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం అని వివరించారు. తాండూరు కు దాదాపు 1000 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్ , ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత , డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, దారాసింగ్, డాక్టర్ సంపత్ కుమార్, తాండూరు మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల, గ్రామ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లాల మోటార్ సైకిల్ దొంగ అరెస్టు

### - తాండూరు పట్టణ సి ఐ వెల్లడి

తాండూరు / జూన్ 12 :



తాండూర్ లో అంతర్ జిల్లాల మోటార్ సైకిల్ దొంగ నుఅరెస్టు చేసినట్లు తాండూరు పట్టణ సి ఐ వెల్లడి సంతోష్ కుమార్ వెల్లడించారు. జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఉదయం తాండూర్ పట్టణ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఎండి. సాజీద్, పోలీస్ క్రైమ్ సిబ్బంది అంజాద్, శివ కుమార్, సాయప్ప, శబిల్ అహ్మద్, నమ్మదగిన సమాచారం మేరకు విలియం మూన్ చౌరస్తా వద్ద వెహికిల్ చెకింగ్ చేస్తుండగా హైదరాబాద్ రోడ్ నుండి వస్తున్న ఒక వ్యక్తి బైక్ ని ఆపి , తన బైక్ యొక్క డాక్యుమెంట్స్ మరియు అతని వివరములు అడిగే క్రమంలో అతను అట్టి బైక్ని వదిలి పారిపోతుండగా అతనిని పట్టుకొని తాండూర్ పోలీసు స్టేషన్ కి తీసుకొని వచ్చి విచారించగా యాలాల మండలం కమాల్ పూర్ గ్రామానికి చెందిన బోయిని శ్రీకాంత్ (24) గా గుర్తించారు. అతను హైదరాబాద్ నగరం లోని వివిద ప్రాంతాలలో మొత్తం 15- మోటార్ సైకిల్ లని దొంగతనం చేసి,10-మోటార్ సైకల్ లని తాండూర్ మండలం లోని బిజ్వార్ గ్రామస్తులకు అమ్మగా , 4-మోటార్ సైకల్ లని తర్వాత అమ్ముకోవడానికి తన ఇంటివద్ద దాచి వుంచాడు. మిగిలిన 1-మోటార్ సైకల్ తాను నడుపుతూ పట్టు పడటం జరిగింది.దొంగిలించిన మోటార్ సైకిల్ లలో 5 మోటార్ సైకిల్ సంబందించి తాండూర్ పోలీస్ స్టేషన్ నందు ఒక కేసు, సైబరాబాద్ పోలీసు కమిషనరేటు పరిదిలోని అల్లా పుర్, చందానగర్ పోలీసు స్టేషన్ లనందు 4 కేసులు నమోదు అయ్యాయి. గతంలో కూడా ఇట్టి నేరస్తుడు యా లాల, కూకట్పల్లి , మియాపూర్, సనత్ నగర్, బంజారా హిల్స్, బాచుపల్లి, చందానగర్ మరియు మాదాపూర్ పోలీసే స్టేషన్ లలో నమోదు అయిన సుమారు 20 కేసులలో జైలుకు వెళ్ళి రావడం జరిగింది. ఇట్టి నేరస్తుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది.
చాక చక్యంగా వ్యవహరించి నేరస్థున్ని పట్టుకొని అతని వద్ద నుండి 15- మోటార్ సైకళ్లను స్వాదీనం చేసుకొన్న( విలువ అందజ రూ.7,50,000/-) దొంగతనం కేసులని ఛేదించిన పట్టణ ఇన్స్పెక్టర్ జి . సంతోష్ కుమార్ , సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ అబ్దుల్ సజీద్ మరియు క్రైమ్ సిబ్బంది అయిన హెడ్ కానిస్టేబుళ్లు అంజాద్ ,శివకుమార్ మరియు కానిస్టేబుళ్లు సాయప్ప , షబీల్ అహ్మెద్ లను జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి అభినందించారు.

# ఎన్ని సార్లు సందర్శించిన పరిష్కారం నోచుకోలేని ప్రభుత్వ పాఠశాలలు

### బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్





శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జరుగుతున్న వరద భీభత్సంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మదినగూడ ప్రభుత్వ పాఠశాలలో వరద నీరు చేరడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారాని తెలుసుకుని బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ స్థానిక నాయకులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్లు ఎన్ని సార్లు పాఠశాలను సందర్శించిన పరిష్కరం కాకపోడం సిగ్గు చేటు అన్ని అన్నారు. వరద ప్రభావితం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అన్ని అన్నారు. రాష్ట్రంలో ఈ రోజే మొదలైన స్కూళ్లకు రెడ్ కార్పెట్ స్వాగతం పలుకుతామన్న రాష్ట్ర ప్రభుత్వం మాటలతో చెప్తుంటే దానికి భిన్నంగా మదినగూడ లో డ్రైనేజీ నీళ్ల మధ్యల విద్యార్థులు గడపాల్సిన దుస్థితి వచ్చింది ఈ సమస్య కాదు బస్తీల్లో కూడా చిన్న వర్షాలు కురిస్తే మొత్తం నీటిమయం అయి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అన్ని అన్నారు. ఇప్పటికైనా నాయకులు, అధికారులు మేలుకొని ఇలాంటి సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని అన్నారు. లేని పక్షంలో ప్రజలే మీకు బుద్ధి చెపుతారు అన్ని ఈ సందర్భంగా తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ , బిజెపి నాయకులు సురేష్ కురుమ , కేవీ , కుమార్ , శివ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ డివిజన్లో మధుయాష్కీ పర్యటన

### బాతుల చెరువు సుందరీ కరణ, కుమ్మరి కుంట పై రహదారి విస్తరణ పై ఉన్నతాధికారులతో మాట్లాడుతానని వెల్లడి



హయత్ నగర్ నీలగిరి వార్త( జూన్ 12):

టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ గురువారం హయత్ నగర్ డివిజన్లో పర్యటించారు. హయత్నగర్ పాత గ్రామంలోని పార్కును పరిశీలించారు. పీర్ల కొట్టం స్థలాన్ని పరిశీలించిన ఆయన.. స్థానిక ముస్లిం సోదరుల కోరిక మేరకు వెంటనే రేకులతో షెడ్డు నిర్మిస్తామని పేర్కొన్నారు. హయత్ నగర్ కుమ్మరి కుంట, బాతుల చెరువులను పరిశీలించారు. చెరువులో నీటి నిల్వ సామర్థ్యం తక్కువగా ఉంటుండడంతో వేసవికాలంలో బోర్లు కూడా పనిచేయడం లేదని స్థానికులు వివరించారు. పూడికతీత పనులు చేపట్టితే బాగుంటదని వివరించారు. చెరువుల్లో డ్రైనేజీ కలపడం అడ్డగోలుగా విడుదల పడేయడం తో ఇబ్బందులు పడుతున్నట్లు పరిసర ప్రాంతం ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ... బాతుల చెరువు కట్టను సుందరీకరణ చేసి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణ కల్పించేందుకు అధికారులతో మాట్లాడుతానని పేర్కొన్నారు. కుమ్మరి కుంట చెరువు కట్టపై రహదారిని విస్తరించి అభివృద్ధి చేసేలా చర్యలు చేపడతామని వివరించారు. ఆ చెరువులో నీటి నిల్వ సామర్థ్యం పెంచేందుకు పూడికతీయుట విషయంలోనూ చర్చించనున్నట్లు పేర్కొన్నారు.
తాను చిన్నప్పుడు ఆడుకున్న సాహెబ్ నగర్ సమీపంలోని పంజాగుట్ట ప్రాంతాన్ని మధుయాష్కీ గారు సందర్శించారు. తన స్నేహితులతో కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా చిల్లా మౌలాలి ఆషూఖానాలో ప్రార్థనలు చేశారు.
హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్న గోని రవీందర్ గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డి , కళ్లెం నరసింహారెడ్డి , పిడుగు సుభాష్ , పిడుగు శ్రీనివాస్, నీరిడు సహదేవ్, ఆకిటి బాల్ రాజ్, దాసరి మోని శ్రీనివాస్, లింగం సందీప్, నాయకుడు దాము మహేందర్ యాదవ్, సల్మాన్, రఫిక్ పాల్గొన్నారు.



# తాండూరు పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తా

### - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూరు / జూన్ 12 :

తాండూరు పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరు పట్టణంలోని విలియం మూన్ చౌరస్తాలో రూ.21 లక్షల వ్యయంతో ఆర్టీవో ఆఫీస్ నుండి రాయల్ కాంట వరకు, ఆదర్శ నగర్ పాతకుంటలో రూ.2 కోట్ల వ్యయంతో వినాయక కన్వెన్షన్ నుండి రైల్వే అండర్ బ్రిడ్జి వరకు నూతనంగా నిర్మించే సైడ్ డ్రైన్ నిర్మాణానికి స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరు అభివృద్ధి నా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులుపాల్గొన్నారు.

# లాగచర్ల రైతులకు రూ. 1.15 కోట్ల పరిహారం

### - అందజేసిన సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్



తాండూరు / జూన్ 12 :

కొడంగల్ నియోజకవర్గం లాగచర్ల రైతులకు రూ. 1.15 కోట్ల పరిహారం చెక్కులను తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ అందజేశారు. గురువారం తాండూరు లో ఇండస్ట్రీయల్ పార్క్ కోసం భూములు కోల్పోయిన 44 మంది రైతులకు రూ. 1,15, 55,154 చెక్కులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ శిథిలావస్తు చేరుకొని ప్రజలు నానా అవస్థలు పడ్డారు

### మాజీ మున్సిపల్ చైర్మన్ కురుమల సత్యనారాయణ.

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో ఎల్లారెడ్డి శాసన సభ్యులు ఎల్లారెడ్డి నూతన బస్టాండ్ పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్న కూడుముల సత్యనారాయణ మాట్లాడుతూ పాత బస్టాండ్ ఎప్పుడు కూలి పోతుందో కూడా తెలియని అంత శిథిలావస్థలో ఉండేదని కానీ శాసనసభ్యులు మదన్ మోహన్ అన్న చిత్తశుద్ధితో అత్యాధునిక అంగులతో అత్యద్భుతంగా ఎల్లారెడ్డి నూతన బస్టాండ్ ప్రతి నిర్మాణ దశలో ఎంతో కృషి చేశారని వాళ్ళ కృషిని కొనియాడారు. కాంట్రాక్టర్ మధ్యలో వదిలిపోతే మదన్ అన్న మొక్కవోని దీక్షతో నాణ్యతలో ఎక్కడ కూడా రాజీ పడకుండా ఉండాలని నూతన కాంట్రాక్టర్కు నియమించి నిరంతరం పర్యవేక్షించారు వారి ఫలితమే ఈ నూతన బస్టాండ్ అని ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తెలియజేయడం జరిగింది.

# శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన పట్టణ అధ్యక్షుడు పాఠకుల వినోద్ గౌడ్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో నూతన బస్టాండ్ పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్న పాఠకుల వినోద్ గౌడ్ మాట్లాడుతూ తాము చిన్నప్పటినుంచి చూస్తున్నాం కానీ మచ్చుకైన అభివృద్ధి లేదని గత 40 సంవత్సరాలుగా ఎల్లారెడ్డి పట్టణం వెనుక పడ్డదని. కానీ శాసనసభ్యులు మదన్ మోహన్ శాసనసభ్యులో అడుగుపెట్టిన మొదటి రోజు నుంచి ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పాటు ఎల్లారెడ్డి పట్టణం సమస్త రూపురేఖలు మారుస్తున్నారు విజను ఉన్న నాయకుడు మదన్ మోహన్ అన్న అని తెలియజేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-



ఎల్లారెడ్డి మండలంలోని మీసం పల్లి గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయిలు మేనకోడలు వివాహం ఇటీవల జరిగింది. నూతన దంపతులను ఎల్లారెడ్డి శాసనసభ్యులు ఆశీర్వదించడం జరిగింది. అంతేకాకుండా కాంగ్రెస్ కార్యకర్తలతో పలు అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా, పట్టణ అధ్యక్షుడు పాటకుల వినోద్ గౌడ్, ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ,తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ గాజే తిరుపతి, బోర్ వెల్ సాయిలు కుటుంబ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు శామ్యూల్ ,పలువురు డైరెక్టర్లు కాంగ్రెస్ యువ నాయకులు, పాల్గొనడం జరిగింది.

# కోతులను పట్టివేత తరలింపు

**జూనియర్ కళాశాలలో పట్టిన కోతులు**

**హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు**

**కోతులను తరలించేందుకు సంప్రదించాల్సిన నెంబర్ ఫోన్ నెంబర్ 99495 60353**

**తరలిస్తున్న మున్సిపల్ అధికారులు**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలో 20 వార్డులలో కోతుల సమస్యను పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపడుతున్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో బోను ద్వారా పట్టిన కోతులను అమరాబాద్ ఫారెస్ట్ కు తరలించారు. చిన్నపిల్లలు మొదలుకొని పెద్దకొత్తల వరకు ఇండ్లపై వస్తువులను చిందర వంద చేస్తూ మనుషులపై దాడులు చేస్తూ భయాన్ని సృష్టిస్తున్నాయని వాటిని పూర్తిగా తరలించి పట్టణాల్లో కోతుల బెడద లేకుండా చర్యలు చేపడతామని తెలిపారు .ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్ మున్సిపల్ సిబ్బంది నీల రవి , శీను తదితరులు ఉన్నారు.

# గోగువారిగూడెంలో ప్రాథమిక పాఠశాల పున: ప్రారంభం

**ప్రభుత్వ బడి ముద్దు - ప్రవేట్ బడీ వద్దు: ప్రధానోపాధ్యాయులు కోట్య నాయక్**





నీలగిరి వార్త / జూన్ 12/ నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం గోగు వారి గూడెం ప్రాథమిక పాఠశాల పున :ప్రారంభం పండగ వాతావరణం లో జరిగింది.ఈ కార్యక్రమానికి ,గ్రామపంచాయతీ కార్యదర్శి జగదీష్, పాఠశాల ఉపాధ్యాయులు జనార్ధన్ చారి,కవిత, అంగన్వాడి టీచర్ ఝాన్సీ రాణి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ చంద్రమ్మ, కమిటీ సభ్యులు, మహిళా సంఘం సభ్యురాలు పురం స్వాతి, ప్రత్యేక ఆహ్వానితులుగా బండ్ల అనసూయమ్మ,గ్రామ పెద్దలు,విద్యార్థులు తల్లిదండ్రులు, హాజరై నారు. ఈ సందర్భంగా అనసూయమ్మ పాఠశాలలో విద్యార్థులకు , అంగన్వాడి పాఠశాలను విద్యార్థిని విద్యార్థులకు ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం నాడు స్కూల్ బ్యాగ్స్ ఇప్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన అందరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. కొట్యానాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా పాఠశాల ప్రాణాలను శుభ్రం చేసిన గ్రామపంచాయతీ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# పదవ వార్డులో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

**దశలవారీగా 20 వార్డులలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం**



దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లను అందించాలని కృత నిశ్చయంతో ఇందిరమ్మ ఇండ్లను చేపట్టిందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని 10వ వార్డులోని అయ్యప్ప నగర్ కాలనిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరుసగా జరుగుతున్న శంకుస్థాపనలతో ప్రజల్లో విశ్వాసం బలపడుతోందని, ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు అందేలా పనిచేస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లతో పేదలకు చిరకాల స్వప్నం నెరవేర్చడం నా బాధ్యత అని పేర్కొన్నారు.వచ్చే 5 ఏళ్లలో ప్రతి అర్హుడికి ఇల్లు ఇవ్వాలన్నది నా ముఖ్య సంకల్పం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మునిసిపల్ కమీషనర్ సుదర్శన్, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ మాజీ ఎం ఎ సిరాజ్ ఖాన్, మాజీ ఎంపీపీలు నల్లగా జాన్ యాదవ్ ,పల్ల నరసింహారెడ్డి, పున్న వెంకటేశ్వర్లు పొన్నెబోయిన సైదులు , కొర్ర రామ్ సింగ్ , మాజీ కౌన్సిలర్ జయప్రకాష్ నారాయణ, మాజీ వైస్ చైర్మన్ రహత్ అలీ, తోఫిక్ ఇలియాస్ ప్రదీప్ కౌన్సిలర్లు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ వి టి ని సన్మానించిన ఎస్బిఐ ఆఫీసర్ అసోసియేషన్



దేవరకొండ నీలగిరి వార్త

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఓ బి సి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్విటి ని ఎస్బిఐ ఆఫీసర్ అసోసియేషన్ నల్గొండ ఏవో డి జి ఎస్ శ్రామిక్, అవార్డ్స్ స్టాఫ్ అసోసియేషన్ డి జి ఎస్ సుమన్, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ డి జి ఎస్ శ్రవణ్, రవి సాయి కలసి శాల్వాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియపరిచినారు.

# భవిత సెంటర్ సందర్శించిన ఎమ్మెల్యే

**సెంటర్ను సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేసిన ఎమ్మెల్యే**

**ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం చేయూత**

**ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మెరుగైన వసతులను కల్పించిన కలెక్టర్**

**విద్యార్థులకు చాక్లెట్లను పంచిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని బాలుర జూనియర్ కళాశాల హై స్కూల్ జిల్లా ఆవరణలో ఉన్నటువంటి భవిత పాఠశాలను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థుల కోసం పాఠశాల లో మంచినీటి సౌకర్యం ర్యాంపు ఏర్పాటు చేయాలని కలెక్టర్కు సూచించినట్లు తెలిపారు. పనులు వేగవంతంగా జరగడంతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో డానియల్ విద్యార్థులకు చాక్లెట్లను తీసుకురాగా ఎమ్మెల్యే విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాతృనాయక్, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, మాజీ ఎంపీపీ పల్ల నరసింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శిరందాసు కృష్ణయ్య, భవిత సెంటర్ స్పెషల్ టీచర్ జే .పాండు నాయక్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి, లస్కర్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర రామ్ సింగ్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తౌఫిక్ ఖాద్రి, ఇలియాస్ ,విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సూర్య తండాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

**శంకుస్థాపనలు చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**శాలువాతో ఘనంగా సన్మానించిన మాజీ సర్పంచ్ నారాయణ నాయక్**





దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా కొనసాగుతుంది. దేవరకొండ మండలంలోని సూర్యాతండా గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేదలు సొంత ఇంటి కల నెరవేర్చడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందని దేవరకొండ నియోజకవర్గం లో 3500 ఇళ్లను మొదటి విడతలో అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి అర్హుడైన పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లను అందించి తీరుతామని తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే లక్ష్యంతో పనిచేస్తున్న ప్రభుత్వానికి లబ్ధిదారుల దీవెనలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తున్నాయి అని అన్నారు.రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు ఒక సైనికునిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సొంత గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేను మాజీ సర్పంచ్ నేనావత్ నారాయణ నాయక్ శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శిరందాసు కృష్ణయ్య, ఎంపిడిఓ డానియల్, హౌసింగ్ డి ఈ నాగేందర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, మాజీ సర్పంచులు నారాయణ,నర్య నాయక్,శివయ్య,జగన్, లచ్చిరామ్, యాదయ్య,మీడియా %డ% కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ నర్ర బాలు , పంచాయతీ కార్యదర్శి పద్మ,కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటయ్య,రవి నాయక్,కిషన్ నాయక్,గోపాల్ నాయక్, విద్యుత్ కాంట్రాక్ట్ సంతోష్ రాథోడ్, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటపాటల విద్యా - అంగన్వాడి విద్యా

**అంగన్వాడికి రండి -ఆరోగ్యంగా ఉండండి**

**అంగన్వాడీలో పిల్లల నమోదు చేయండి- వారి భవితకు పునాది వేయండి : సిడిపిఓ రేఖల మమత**





నీలగిరి వార్త/ జూన్ 12/ నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్

ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో ఈనెల 10 నుండి 17వరకు నిర్వహించబడే " అమ్మ మాట – అంగన్వాడీ బాట" కార్యక్రమంలో భాగంగా గురువారం సీడీపీఓ రేఖల మమత ఆధ్వర్యంలో బండమీది గూడెం సెక్టార్, యాదగిరి పల్లి అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీడీపీఓ రేఖల మమత మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిం చబడే ప్రీ స్కూల్ విద్యను పిల్లలు సద్వినియోగం చేసుకోవాల ని , అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు అన్ని రకాల సదుపాయాలు కలిగి ఉన్నాయని, ప్రీ స్కూల్ బుక్స్, భోదనోపకరనాలు,మొదలగు వాటి ద్వారా ,ఆట పాటల ద్వారా ,పిల్లల యొక్క సృజనాత్మక ను మెరుగుపరిచే విధంగా అంగన్వాడీ ప్రీ స్కూల్ విద్య పైన తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది.అందరూ కూడా అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించబడే నాణ్యమైన ప్రీ స్కూల్ విద్యను సద్వినియోగపరుచుకోవాలని వివరించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలను చక్కగా మామిడి తోరణాలతో ,పువ్వులతో అలంకరించబడి,అదేవిధంగా స్కూల్ ఓపెనింగ్ కార్యక్రమాన్ని" పిల్లలకు పుష్ప గుచ్చాల ద్వారా, పండుగ వాతావరణంలో సంతోషకారంగా ఆహ్వానించడం జరిగింది. అదేవిధంగా బడిబాటకు సంబంధించిన స్లొగన్స్ తో "అమ్మ మాట– అంగన్వాడీ బాట"ర్యాలీ ను నిర్వహించడం జరిగింది.అర్హులైన లబ్ధిదారులను అంగన్వాడీ కేంద్రాలకు ఆహ్వానించడం జరిగింది. తదనంతరం పిల్లలు మరియు తల్లిదండ్రులు తదితరులతో సెల్ఫీ ఫోటో దిగి పిల్లలను సంతోషపర్చడం జరిగింది.అదేవిధంగా సీడీపీఓ మేడమ్ అంగన్వాడీ కేంద్రంలో మొక్కను నాటి పోషణ వాటిక ను అభివృద్ధి చేయాలని, కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేసుకోవాలని వివరించడం జరిగింది.ఈ విధంగా అందరికీ ప్రీ స్కూల్ పిల్లల యొక్క నమోదు మరియు పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండమీదిగూడెం సెక్టార్ సూపర్వైజర్ హేమాదేవి, విద్యా కమిటీ చైర్మన్ ఆర్ వసంత,బీసీ కవిత,అంగన్వాడి టీచర్స్ కే భాగ్యలక్ష్మి,సత్యలక్ష్మి, జె లక్ష్మి, నాగూర్ బి , హెల్పర్ లక్ష్మమ్మ ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సభ్యులు,పిల్లలు తల్లిదండ్రులు లబ్ధిదారులు తదితరులుపాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తారని లక్షలు కాజేసిన వ్యక్తి అరెస్ట్

**ప్రభుత్వ ఉద్యోగాల పేరిట మోసం**

**ఎనిమిది లక్షల రూపాయలు రికవరీ అరెస్టు రిమాండ్**

**ఇరువురు వద్ద నుండి లక్షల్లో మోసం**

**నమ్మి మోసపోయిన బాధితులు**

**మార్చి 1- 2025 న ఫిర్యాదు**

**దర్యాప్తు వేగవంతం చేసిన పోలీసులు**

**ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికితే మోసపోవద్దు**

**ఏ ఎస్ పి పి.మౌనిక**




దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ డివిజన్లోని పీఏపల్లి మండలంలోని రంగారెడ్డి గూడెం ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో ప్రాజెక్ట్ ఆఫీసర్గా పనిచేస్తున్నానంటూ ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి దేవరకొండ పట్టణంలోని బిఎన్ఆర్ కాలనీకి చెందిన షేక్ సైదా బేగం, షేక్ తబ్రేజ్ ,తో పాటు మూడవత్ స్వాతి రమేష్ల నుండి దశలవారీగా 17 లక్షల రూపాయలను తీసుకొని ఉద్యోగాలు ఇప్పించకపోగా కనిపించకుండా పోయాడని మార్చి నెలలో దేవరకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందిందని ఏఎస్పి పి.మౌనిక పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని లక్షల రూపాయలు తీసుకొని ఉద్యోగాలు ఇప్పించకుండా పారిపోయిన వ్యక్తిని ఎనిమిది లక్షల రూపాయలు రికవరీ చేసి చేస్తూ గురువారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు.నిందితుడు అనంతపురానికి చెందిన మాదిన్నె కృష్ణ, అలియాస్( వేణుగోపాల్ రెడ్డి) గా బిఎన్ఆర్ కాలనీలో 2022 సంవత్సరం నుండి నివాసం ఉంటూ ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో ప్రాజెక్ట్ ఆఫీసర్గా చలామణి అవుతూ ఇంటి పక్కన ఉన్నటువంటి వారిని ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తానని నమ్మించి 17 లక్షల రూపాయలను వసూలు చేసి ఉద్యోగాలు ఇప్పించక తప్పించుకుపోయాడని తెలిపారు. ఇతనిపై దేవరకొండ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 66/ 2025/%బ/ం% 420 చీటింగ్ కేసుగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. ఇతని వద్ద ఎనిమిది లక్షల రూపాయలను రికవరీ చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో దేవరకొండ సిఐ నరసింహులు, ఎస్సైలు రవ్వ కోటేష్ ,నారాయణరెడ్డి, లతో పాటు కేసు దర్యాప్తులో కానిస్టేబుల్స్ కాటి సతీష్, బూర అంజి, రైటర్ జి. రాజారాం, పి . వెంకన్న, ఎస్.కె. చాంద్ పాషా, అసిస్టెంట్ రైటర్ జి. యాదయ్య, ఎస్ జి సోమ్లా లు నిందితుడిని పట్టుకోవడానికి అత్యంత ప్రతిభ కనబరిచినందుకు పోలీస్ అధికారులుకు శాఖ పరమైన రివార్డులు అందించి అభినందిస్తున్నట్లు తెలిపారు .

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అడుగుజాడల్లో మా అడుగు"

**మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రావుల రమేష్**

గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జూన్ 12:



మునుగోడు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు, నిత్యం ప్రజల సమస్యల కోసం పోరాడే నాయకత్వం రాజగోపాల్ రెడ్డి కే సొంతం. ఆయనే మా ఆదర్శం. ఆయన అడుగుజాడల్లో మేము అడుగేస్తాం" అని గట్టుపల్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రావుల రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రజల కోసం నిరంతరం అందుబాటులో ఉండే, సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పనిచేసే రాజగోపాల్ రెడ్డి నాయకత్వం ప్రజల హృదయాలను గెలుచుకుందని అన్నారు.పేదల గళం వినిపించే ప్రతి స్థాయిలో కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోంది. రాజగోపాల్ గారు చూపిన ప్రజా దిశలో మేమంతా ముందుకెళ్తాం. గ్రామ స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి చిన్న సమస్యకు పరిష్కారం అందించేందుకు ఆయన చెప్పిన ప్రతి మాటను మార్గదర్శకంగా తీసుకుంటాం" అని రమేష్ తెలిపారు.

ఇదే సందర్భంలో ఆయన మరో కీలక వ్యాఖ్య రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోతే, అది తెలంగాణ పేద ప్రజలకే అన్యాయం చేసినట్టే. పార్టీకి అంకితంగా పనిచేసే నాయకులు పురస్కరించబడాలి. ప్రజల్లో విశ్వాసం ఉన్న నాయకుడికి మంత్రి పదవి రాకపోతే, అది అన్యాయమే" అని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.కాంగ్రెస్ కార్యకర్తలంతా రాజగోపాల్ రెడ్డితోనే ఉన్నారని, ఆయనకు న్యాయం జరగాలన్నదే తమ లక్ష్యమని రావుల రమేష్ స్పష్టంగా తెలిపారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం జరగడంతో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర బిక్షపతి

దేవరకొండ నీలగిరి వార్త



గుజరాత్ లోని అహ్మదాబాద్ దగ్గర చాలా దారుణమైన ఎయిర్ క్రాష్ భారతదేశంలోనే ఇది చాలా పెద్ద ఎయిర్ క్రాష్ దాంతో విమానం కూలి 242 మృతి చెందడం జరిగింది, మృతుల్లో 169 మంది భారతీయులు 53 బ్రిటిషర్లు ఏడుగురు పోర్చుగీస్ ఒకరు కెనడియన్ 11 మంది చిన్నారులు ఇద్దరు పసిపిల్లలు కూడా చనిపోవడం చాలా బాధాకర విషయం వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను.

# ఆకస్మిక తనిఖీ



నీలగిరి వార్త పాలకీడు

గురువారం పాలకవీడు మండలంలోని ప్రాథమిక పాఠశాల పాలకవీడు పిఎం శ్రీ ఎంపీపీ ఎస్ బొత్తల పాలెం. ఎంపీపీ ఎస్ బెట్టె గూడం పాఠశాలను మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ లను తనిఖీ చేసి విద్యార్థులకు అందింది లేనిది అడిగి తెలుసుకోవడమే కాకుండా విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులతో కలిసి అందించడం జరిగింది విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులందరికీ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి సూచనల మేరకు తగిన విధంగా సూచన చేయటం జరుగుతుందని తెలియపరిచారు. అంతే కాకుండా పాఠశాలలు ప్రారంభమైనందున ప్రధానోపాధ్యాయులు జాగ్రత్తతో పాఠశాలలను శుభ్రపరిచి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు మధ్యాహ్న భోజనం ఏజెన్సీలు బియ్యాన్ని జాగ్రత్తగా పరిశీలించి శుభ్రపరిచి తగిన విధంగా పరిశుభ్రమైన వాతావరణంలో వండి విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. అదేవిధంగా గుణాత్మక విద్యలో పాలకవీడు మండలాన్ని జిల్లా స్థాయిలో గుర్తించేలా చేయడానికి ఉపాధ్యాయులందరూ ఏకతాటిపైకి వచ్చి కృషి చేయాలని సూచించారు..

# బోత్తలపాలెంలో అమ్మ మాట- అంగన్వాడి బడిబాట కార్యక్రమం



నీలగిరి వార్త పాలకీడు

సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం బోత్తలపాలెం అంగన్వాడి కేంద్రం 1, 2, కేంద్రాలలో అమ్మ మాట– అంగన్వాడి బడిబాట కార్యక్రమం అంగన్వాడీ టీచర్స్, ప్రైమరీ స్కూల్ టీచర్స్ ల ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి స్కూల్లో చేర్పించాలని ప్రతి ఇంటి తల్లిదండ్రుల దగ్గరకు వెళ్లి వారిని సందర్శించి అంగన్వాడి స్కూల్లో గత కొన్ని సంవత్సరాల నుండి ప్రీస్కూల్ వర్క్ బుక్స్, పెగ్గ్ బోర్డ్, మూడు నుండి నాలుగు సంవత్సరాలలోపు పిల్లలకు ఎల్కేజీ, నాలుగు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు యూకేజీ, అనేకరకాలైన కథల పుస్తకాలు, పూర్వ గణిత భావనలు, ప్రీ స్కూల్ కు సంబంధించిన ఆట వస్తువులు టేబుల్స్ రంగురంగుల బొమ్మలు మేథో వికాసాన్ని పెంపొందించేందుకు ఇప్పుడున్న ప్రభుత్వ ఆదేశాల మేరకు వినూతమైన పాఠ్య పుస్తకాలు వారికుండే వసతులు స్కూల్, యూనిఫామ్స్, మెరుగైన విద్య వైద్యం సరికొత్తగా రూపుదిద్దుకున్నాయి, భోజన సౌకర్యం ఇంకా మెరుగుపరిచేందుకు ప్రభుత్వ నిర్ణయాల మేరకు మంచి భోజనం అందించాలని నిర్ణయించారు,అంగన్వాడి ప్రీ స్కూల్లో ఇంగ్లీష్ మీడియం బోధన పద్ధతి చాలా చక్కగా రూపుదిద్దుకుంది, కావున అందరూ మీ పిల్లలను అంగన్వాడి స్కూల్ కు పంపించాలని చెప్పడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాబు, అంగన్వాడి టీచర్స్, జానకమ్మ ప్రేమలత, ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు శేఖర్, ఉపాధ్యాయులు పూలా సింగ్, ఝాన్సీ, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలకు భాగస్వాములు కావాలి

**అంతర్జాతీయ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ**

**దుకాణ యజమానులతో హామీ పత్రాలు**



నీలగిరి వార్త, సూర్యాపేట:-

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోఅంతర్జాతీయ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం బాల రక్ష భవన్ ,మహిళా శిశు సంక్షేమ శాఖ ,యాక్షన్ పర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్,(ఎయిడ్) సంస్థ, శ్రమ విభాగం, బాల కార్మికుల శాఖ సంయుక్త, ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు, ఎయిడ్ స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, మరియు వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ర్యాలీని జిల్లా సంక్షేమ అధికారి మరియు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ జెండా ఊపి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ,బాల్యాన్ని కాపాడడం మన సమాజం బాధ్యత. ప్రతి ఒక్కరూ బాల కార్మిక వ్యవస్థ నిరోధించేందుకు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ర్యాలీ అనంతరం సూర్యాపేట పట్టణంలోని ప్రధాన వ్యాపార ప్రాంతాల్లో వ్యాపారస్తులకు బాల కార్మికుల నిషేధంపై అవగాహన కల్పించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే చట్ట ప్రకారం నేరమని, కార్మికులను ఉపయోగించకుండా, వారికి విద్య, ఆరోగ్యం వంటి మౌలిక హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా పౌరులు, వ్యాపారస్తులు బాల కార్మికతకు వ్యతిరేకంగా తమ మద్దతు తెలుపుతూ హస్తాక్షరాలు చేశారు. కార్యక్రమంలో కె. నరసింహారావు , అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ అరుణ ,జిల్లా శిశు సంక్షేమ అధికారి, బి. రవికుమార్ , సి డబ్ల్యూ సి చైర్మన్ రమణారావు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ,జిల్లా సంక్షేమ సమితి, జిల్లా చైన్ హెల్ప్ లైన్ , శ్రమ పరిశ్రమాధికారి, ఎయిడ్ ఎన్జీవో సి ఎస్ ఎం వి. సోమన్న , జి. వెంకటేష్ ,ఎయిడ్ ప్రతినిధులు యన్.జి.ఓ.ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాఠశాల బస్సు డ్రైవర్లతో అవగాహన సదస్సు



నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం సీఆర్కే సూర్యాపేట జిల్లా

స్కూల్ బస్సు డ్రైవర్లు బస్సు నడిపేటప్పుడు రహదారులపై ఉన్న భద్రతా సూచనలను తప్పకుండా పాటించాలని మోటార్ వాహన తనిఖీ అధికారి షేక్ జిలాని సూచించారు. పాఠశాల బస్సు డ్రైవర్లతో నిర్వహించిన సమావేశం మరియు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులతో వెళ్లే వాహనాలలో సహాయకులను ఏర్పాటు చేసుకోవాలన్నారు.కోదాడ పరిధిలో 220 కి పైగా స్కూలు మరియు కాలేజీ బస్సులు ఉన్నాయి. అందులో ఇప్పటి వరకి 95% వాహన సామర్థ్య పరీక్షలు చేయించినారు, మిగిలిన బస్సులు కూడా తొందరగా వాహన సామర్థ్య పరీక్షలు చేయించగలరు. స్కూలు బస్సు డ్రైవర్లు నిబంధనలు కచ్చితంగా పాటించాలి. స్కూల్ యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించాలి. పిల్లలను బస్సు ఎక్కించేటప్పుడు మరియు దించేటప్పుడు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను ఆపాలి. డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయకూడదు పిల్లలను గమ్య స్థానాలకు జాగ్రత్తగా చేరవేయాలి. బస్సు డ్రైవర్లు మద్యం సేవించి మరియు సెల్ఫోన్లు ఉపయోగించినట్లు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోబడును. బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్ మరియు ఫైర్ సిలిండర్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలి. మరియు బస్సులో సీటు కెపాసిటీకి మించి స్కూల్ పిల్లలను ఎక్కించరాదు, ఎక్కించిన యెడల కఠిన చర్యలు తీసుకోబడును. షేక్ జిలాని మోటార్ వాహన తనిఖీ అధికారి కోదాడ.....

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

**ప్రముఖ యోగా గురువు పోషాల శ్రీనివాస్.**



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయము ఆధ్వర్యంలో హన్మకొండ విజయ టాకీస్ రోడ్డు లోని శ్రీ సద్గురు శివానంద వేద మండపం లో జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలలో ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్ ని రాజయోగిని బ్రహ్మకుమారిలు సవిత, విమల, శ్రీదేవి లు ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ సందర్భంగా యోగా గురువు శ్రీనివాస్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా సుమారు 157 గ్రామాలలో ఉచిత యోగ శిక్షణ శిబిరాలను నిర్వహిస్తూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిస్తున్నానని తెలియజేస్తూ భారతదేశంలో పుట్టిన యోగ నేడు విశ్వవ్యాప్తం కావడం చాలా ఆనందంగా ఉందని, ఇలాంటి యోగాను భారతీయులందరూ తమ యొక్క నిత్యజీవితంలో భాగం చేసుకుని ఉదయం సాయంత్రం 30 నిమిషాల పాటు చేయగలిగితే దీర్ఘకాలిక రుగ్మతలైన బిపి, షుగర్, అల్సర్, అస్తమా, థైరాయిడ్, నిద్రలేమి తగ్గుతాయని తెలియజేశారు. ప్రతిరోజు యోగా చేయడం వల్ల మానసిక శారీరక , ప్రశాంతత లభిస్తుందని... ధ్యానం చేయటం వల్ల విద్యార్థినీ విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెంపొందుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యోగా గురువు జితేందర్ , ప్రముఖ డాక్టర్లు ప్రమీల దేవి, వంశీకృష్ణ, ప్రవీణ్ కుమార్, వశిష్ట మరియు అధిక సంఖ్యలో బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా పాలకీడు మండలానికి నాలుగు అవార్డులు

**ఆనంద వ్యక్తపరిచిన ఎంఈఓ**

**ఇంజమూరి కాటయ్య**



నీలగిరి వార్త పాలకీడు

విద్యాసంవత్సరానికి గాను జిల్లా కలెక్టర్ విద్యాశాఖ పై నిర్వహించిన సమీక్ష సమావేశం నందు సూర్యాపేట జిల్లాలోని గత విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులను సత్కరించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు సమావేశం ఏర్పాటుచేసినారు. ఈ సమావేశానికి మండల విద్యాధికారులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు ... ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలకవీడు మండల స్థాయిలో ఉత్తమ పాఠశాలగా నిలిచింది పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి అయిన కాటయ్య ఇంజమూరి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డుల స్వీకరించడం జరిగింది... అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదివి 504 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని జి దేహ కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు మరియు ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది... అదేవిధంగా పాలకవీడు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాలో పదవ తరగతి పూర్తి చేసి జిల్లా లోనే కేజీబీవీ విభాగంలో 564 మార్కులతో మొదటి ర్యాంకు సాధించిన చెవుల స్రవంతి జిల్లా కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రం మరియు అవార్డు అందుకోవడం జరిగింది అదేవిధంగా పాలకవీడు మండలంలో ఎల్లాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్కే యూసుఫ్ మండల స్థాయిలో నాణ్యమైన గుణాత్మక విద్య అందించడంలో నూతన పద్ధతులను అవలంబించినందుకు గాను ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సీత, కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ విధంగా మొత్తం పాలకవీడు మండలానికి నాలుగు అవార్డులు రావడం పట్ల మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య సంతోషం వ్యక్తం చేశారు ఇదేవిధంగా మండలంలోని అన్ని పాఠశాలలో నాణ్యమైన మరియు గుణాత్మక విద్యను అందించే విధంగా కృషి చేస్తామని తెలియపరిచారు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ విద్యాలయ పాలకవీడు స్పెషల్ ఆఫీసర్ సుజాత, జాన్పాడు ప్రధానోపాధ్యాయులు కే లింగయ్య, ఎల్లాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ యూసఫ్ పీఎం, ఎంపీపీ ఎస్ బొత్తల పాలెం ప్రధానోపాధ్యాయులు ప్రగడ శేఖర్, కొండ బాలకృష్ణ, సిహెచ్ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్..**





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నామని తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. సదాశివ నగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో జరిగిన పేరెంట్స్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు

ప్రభుత్వ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మధ్యాహ్న భోజన పథకం, రెండు జతల యూనిఫారం లు, పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు అందిస్తున్నామని ఆయన తెలియజేశారు. దాతల సహకారంతో పాఠశాలలో రంగులు వేయించడం పూర్తి చేయడం జరిగిందని, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు యూనిఫామ్స్ పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాజు, ప్రముఖ శాస్త్రవేత్త ఎల్లారెడ్డి ,మండల స్పెషల్ ఆఫీసర్, మండల విద్యాధికారి యోసేఫ్ , జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి వేణుగోపాల్, వయోజన విద్య ప్రాజెక్ట్ అధికారి వెంకటేశ్వర రావు ,గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.ఇదే గ్రామం లోని ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు విద్యార్థులకు ఉచిత యూనిఫారం , పాఠ్య పుస్తకాలు , నోటు పుస్తకాలు అందజేశారు.

# ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెలు నిర్మాణం చెయ్యాలి



కోదాడ నియోజకవర్గం, సీఆర్కే సూర్యాపేట జిల్లా......



వచ్చేనెల జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిచుకుందాం...

ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి,రాష్ట్ర నాయకులు మునగాల మండల ఇన్చార్జి వడ్డేపల్లి కోటేష్ మాదిగ

మునగాల మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో సత్యమ్మ గుడి వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగాఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రాష్ట్రనాయకులు మునగాల మండలఇంచార్జ్ వడ్డేపల్లి కోటేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగలు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ జులై 7.న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం మునగాల మండలంలోని ప్రతి గ్రామంలో నిర్వహించాలనిప్రతి గ్రామంలో జెండా దిమ్మెలు నిర్మాణం చెయ్యాలని తెలియజేశారు. మాదిగల దైవం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తన జీవితాన్ని మాదిగ సమాజం కోసం అంకితం చేసాడని, ప్రతి సంక్షేమ పథకం లో మందకృష్ణ మాదిగ పోరాటం ఉందని తెలిపారు.మాదిగ జాతి కోసం పోరాడుతూనే సమాజంలో సబ్బండ వర్గాల శ్రేయస్సు కోసం పాటు పడిన వ్యక్తికి పద్మశ్రీ రావడం ఎంతో సంతోషాదయకమని,ఆ పద్మశ్రీ పేద వర్గాలకు వచ్చిందని, జాతి కోసం చేసిన పోరాటాన్ని గ్రామాలలో తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి మాదిగ బిడ్డకు ఉందని, దాంట్లో భాగంగా లెడ్ స్క్రీన్లు ఏర్పాటు చేసి ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానాన్ని చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుడిపాటి కనకయ్య మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షుడు లంజపల్లి శ్రీను మాదిగ, మాజీ ఉపసర్పంచ్ లంజపల్లి వెంకయ్య,లంజపల్లి సత్యం, ఇట్టికాల వెంకన్న,ఇటికాల వెంకటరాములు, జిల్లాపల్లి పిచ్చయ్య, లంజపల్లి లాజర్,జిల్లా తిరపయ్య, లంజపల్లి రఘునాథం, మునగాల మండల మాదిగ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# దేవుడి భూములు కబ్జా చేస్తే పీడీ యాక్ట్ పెడతాం

**రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హెచ్చరిక**

**చెంగిచెర్ల దేవుడి మాన్యాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి సురేఖ.**

**ఎండోమెంటు ల్యాండ్లకి ఫెన్సింగ్ వేయించి పరిరక్షించాలని అధికారులకు ఆదేశం.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాష్ట్రంలో దేవాదాయ శాఖకు సంబంధించిన భూమిని కబ్జా చేసేవారిపై పీడీ యాక్టులు పెడతామని, అసలు దేవాదాయ శాఖకు చెందిన భూములు కబ్జా కాకుండా చూస్తామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. దేవుడి భూములు పరిరక్షించడమే తమ ప్రభుత్వ ధ్యేయం అని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి దేవుడి భూములు కాపాడుతున్నట్టు సురేఖ వివరించారు. గురువారం మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్లలో దేవాదాయ శాఖ భూమి అన్యాక్రాంతం అవుతున్నాయన్న ఫిర్యాదు మేరకు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ... మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 33/8 లో 10.33 ఎకరాలు, సర్వే నెంబరు 33/9 లో 13 ఎకరాలు, సర్వే నెంబరు 33/10 లో 6.33 ఎకరాల చొప్పున మొత్తం 30.28 ఎకరాల భూమిని 1968 లో టీఎల్పీ చారిటబుల్ ట్రస్ట్ కు భూ పట్టదారులైన తోటకూర ఎల్లయ్య యాదవ్, రామయ్య చౌదరి తదితరుల ద్వారా... సీలింగ్ యాక్ట్ నిబంధనల మేరకు సదరు భూమిని 1976 సంవత్సరంలో దేవాదాయ శాఖకు అప్పగించారని తెలిపారు. అప్పటి నుంచి ఈ భూమి దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నదని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ భూమిని కాపాడుతూ వచ్చాయన్నారు. అయితే, ఈ భూములను కబ్జా చేసేందుకు కొంత మంది పని చేస్తున్నారని మంత్రి ఆగ్రహించారు. దేవాదాయ శాఖ భూములు కబ్జాకు పాల్పడిందే ఎవరైనా సరే వదిలే ప్రసక్తే లేదని మంత్రి సురేఖ హెచ్చరించారు. అయినా, భూములను స్వాధీనం చేసుకొని కబ్జా దారులపై పీడీ యాక్ట్ పెడుతామని హెచ్చరించారు. మంత్రి వెంట పర్యటించిన వారిలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కీసర ఆర్డీవో ఉపేందర్ రెడ్డి, మేడిపల్లి తహసీల్దారు హసీనా, దేవాదాయ శాఖ సర్వేయర్లు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవాదాయ శాఖ అధికారులు ఈ భూములు పరిరక్షించేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌తోనూ ఫోన్‌లో మాట్లాడారు. దేవాదాయ శాఖకి చెందిన ఈ 30 ఎకరాల భూములను రక్షించి బార్ కోడ్ చేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**గత ప్రభుత్వంలో దేవుడి భూములపై నిర్లక్ష్యం**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దేవుడి భూములపై నిర్లక్ష్యం కొనసాగింది. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో ఆలయ భూములపై ఫోకస్ పెట్టింది. ఎక్కడెక్కడ భూములున్నాయో... ఎన్ని వేల ఎకరాలు ఉన్నాయో... అన్యాక్రాంతమైన జాగలెన్నో... అనే లెక్కలు తీశారు. రాష్ట్రంలో వివిధ ఆలయాల పరిధిలో మొత్తం 91,827 ఎకరాలున్నట్టు ఎండోమెంట్ గుర్తించింది. అందులో 25 వేల ఎకరాలు కబ్జా అయినట్టు నిర్ధారించింది. మరో 6 వేల ఎకరాలు ఇతర రాష్ట్రాల పరిధిలో ఉన్నట్టు తేలిందని దేవాదాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

# వికారాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సన్నాక సమావేశం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి అబ్జర్వర్ వినోద్ రెడ్డి**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నేడు మధ్యాహ్నం మూడు గంటలకు వికారాబాద్ పట్టణం సాకేత్ నగర్లోని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ నివాసంలో వికారాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి అబ్జర్వర్ వినోద్ రెడ్డి , పరిగి శాసన సభ్యులు, టిపిసిసి సహాయక అబ్జర్వర్ నరేందర్ విచ్చేశారు. ఈ సందర్భంగా వినోద్ రెడ్డి మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షులు, ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ , తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకుల కార్యకర్తల మనోభావాలు తెలుసుకోవడానికి వారితో మమేకమవడానికి కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం అని పెట్టి, ప్రతి జిల్లాకు సీనియర్ నాయకున్ని పంపించడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వికారాబాద్ జిల్లా ఎంతో ముఖ్యమైనదని ముఖ్యమంత్రి శాసన సభాపతి సభాపతి ఉన్న జిల్లా అవడంతో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని అన్నారు.అహర్నిశలు పార్టీ కోసం పాటుపడుతున్న వారికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనంసాక్షి ఎడిటర్ పై కేసు ఎత్తివేయాలి

**అదనపు డీజిపి, ఐజీలకు టీయుడబ్ల్యూజే వినతి**



నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి

జోగులాంబ గద్వాల జిల్లా, పెద్దధన్వాడ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ దుష్ప్రభావాలపై వరస కథనాలను ప్రచురించిన జనంసాక్షి పత్రిక ఎడిటర్ ఎం.ఎం.రహమాన్ పై రాజోలీ పోలీసులు నమోదు చేసిన కేసును వెంటనే ఉపసంహరించు కోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. గురువారం నాడు టీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం, అదనపు డీజిపి (శాంతి భద్రతలు) మహేష్ భగవత్, మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణలను కలిసి వినతి పత్రాలు అందించింది.ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, జనంసాక్షి పత్రిక ఎడిటర్ రహమాన్ గద్వాల జిల్లాకు చెందడంతో ఆ ప్రాంతంతో ఆయనకు అనుబంధం ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గత ఎనిమిది నెలలుగా ఆ ప్రాంత రైతులు చేస్తున్న పోరాటాల్ని జనంసాక్షి పత్రిక వరుస కథనాలు రాసిందని ఆయన తెలిపారు. పెద్దధన్వాడలో రైతులు ఆందోళన చేసిన రోజైన జూన్ 4న, రహమాన్ హైదరాబాద్‌లోనే ఉన్నాడని, ఆ రోజు ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ఓ పరీక్షా కేంద్రంలో హిస్టరీ సబ్జెక్టు పరీక్షను కూడా రాశాడని విరాహత్ పేర్కొంటూ.. హాల్ టిక్కెట్ ను సాక్ష్యంగా చూపించారు. అంతేకాకుండా గతంలో పెద్దధన్వాడలో జరిగిన ప్రత్యక్ష ఆందోళనలో ఏనాడూ రహమాన్ పాల్గొనలేదన్నారు. కేవలం అక్కడి రైతులు చేసిన ఆందోళనలను జనంసాక్షి పత్రిక నిత్యం కథనాలను ప్రచురించిందని, దీనిపై అక్కసు పెంచుకున్న ఫ్యాక్టరీ యాజమాన్యం, ఎడిటర్ రహమాన్‌ను ప్రధాన నిందితుల జాబితాలో చేర్చడం భావ ప్రకటన, పత్రికా స్వేచ్ఛకు గొడ్డలి పెట్టులాంటిదిగా భావిస్తున్నామన్నారు. ఉద్దేశపూర్వకంగా ఫ్యాక్టరీ యాజమాన్యం ఏ2 నిందితుడిగా రహమాన్‌ను చేర్చడం విచారకరమన్నారు. జనంసాక్షి ఎడిటర్‌పై నమోద్కెన 30 సెక్షన్లను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదుపై ఎలాంటి విచారణ జరపకుండా జనంసాక్షి ఎడిటర్‌పై అక్రమంగా కేసులు నమోదు చేసిన రాజోలి ఎస్సై జగదీశ్‌పై చర్యలు తీసుకోవాలని విరాహత్ అలీ డిమాండ్ చేసారు. పోలీసు ఉన్నతాధికారులను కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్వూరి రాములు, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రాజేశ్వరి, హెచ్.యూ.జె అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్ లు ఉన్నారు.

# ఘోర విమాన ప్రమాదంపై ఎంపీ రవిచంద్ర దిగ్భ్రాంతి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గుజరాత్ రాజధాని అహ్మదాబాద్ వద్ద చోటుచేసుకున్న ఘోర విమాన ప్రమాద ఘటనపై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ నుంచి లండన్ పయనమైన విమానం కొద్దిసేపట్లోనే ఒక కాలేజీ భవనంపై కుప్పకూలడం, ప్రయాణికులతో పాటు స్థానికులు, మెడికోలు మృతి చెందడం బాధాకరమని తన సంతాప సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఇటువంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరుగకుండా కేంద్ర ప్రభుత్వం అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిందిగా ఎంపీ రవిచంద్ర సలహానిచ్చారు.మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని ఎంపీ వద్దిరాజు భగవంతున్ని ప్రార్థించారు.

# 32వ డివిజన్‌లో అమ్మ మాట

## అంగన్వాడి బాట కార్యక్రమం లో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 32వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి స్థానిక డివిజన్లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ప్రారంభం చేయడం జరిగింది. కార్పొరేటర్ పల్లం పద్మ రవి మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం నూతన సంవత్సరం కి గాను అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా అమ్మ మాట అంగనవాడి బాట జూన్ 15 నుండి 17వ తేదీ వరకు అంగనవాడి సేవలలో భాగంగా అనుబంధ పోషకాహారం, పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, పూర్వ ప్రాథమిక విద్య, పోషకాహారం – ఆరోగ్య విద్య వంటి సేవలను అంగన్వాడి కేంద్రాలలో అందిస్తున్నారని అన్నారు. ఈరోజు నుండి అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకి భోజనంలో ప్రతి బుధవారం బిర్యానీ కోడిగుడ్లు పోషకాహారాలను చిన్న పిల్లలకు మరియు గర్భిణీలకు అందజేయడం జరుగుతుందని అన్నారు అదేవిధంగా అక్కడికి వచ్చిన మిగతా పిల్లలు తల్లిదండ్రులతో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం శిశు సంక్షేమ శాఖ ద్వారా శిశువుల మరియు గర్భిణీలకు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో అన్ని రకాల పోషక ఆహారాలలో అందిస్తున్న అని అన్నారు అదేవిధంగా ప్రతిరోజు క్రమం తప్పకుండా అంగన్వాడికి పంపించి అక్కడ ఇచ్చే పోషకాహారం తీసుకునేలా చూడాలి అని తద్వారా పిల్లల ఆరోగ్యంగా ఉంటారు అని తెలియజేయడం జరిగింది అదేవిధంగా అంగన్వాడి కేంద్రంలో చిన్న పిల్లలకి ఉచితంగా పలకల పంపిణీ మండ సుజాత చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గారితో సూపర్వైజర్ ఎం రమాదేవి అంగన్వాడి కేంద్రం టీచర్స్ విజయలక్ష్మి, కళ్యాణి సబిత, స్వరూప, సరిత, లతా, సునీత, ఆశా వర్కర్లు మరియు మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవారికి అన్యాయం జరిగితే సహించేది లేదు

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

పేదవారికి అన్యాయం జరిగితే సహించేది లేదని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తెలిపారు ఈరోజు హనుమకొండ రాంనగర్లోని తమ నివాసంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వివిధ వర్గాల ప్రజలు హన్మకొండలోని తమ నివాసానికి చేరుకొని సమస్యలు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి కి విన్నవించారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి గారు ప్రతి సమస్య వింటూ ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ అధికారుల తీరుపై మండిపడ్డారు. సమస్యల పరిష్కారం దిశగా అధికారుల నుంచి సరైన స్పందన లేని పక్షంలో తనకు తెలియజేయాలని వారికి సూచించారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని కొండా మురళి స్పష్టం చేశారు. అలాగే ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 14వ తేదీన వామపక్ష పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వరంగల్ రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించబడుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు గారిని పాల్గొనాలని వామపక్ష నాయకులు ఆహ్వానించారు.

# కరీమాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభోత్సవ వేడుకలు




వరంగల్ సిటీ నీలగిరి వార్త.

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కరీమాబాదులో నూతన విద్యా సంవత్సరం ప్రారంభోత్సవ వేడుకలు పండుగ వాతావరణం లో నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి పేరెంట్స్ టీచర్స్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో విద్య వినయం సరైన విధంగా అందితే వారి భవిష్యత్తు బంగారు మయం అవుతుందని ప్రతి విద్యార్థి పరిశుభ్రత పాటించడానికి బాల్యదశంలోనే ఉపాధ్యాయులు తగు సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు పేరెంట్స్ టీచర్స్ కలిసి పనిచేస్తే ఫలితాలు అద్భుతంగా ఉంటాయని నేను మీకు అన్ని విధాల సహకరిస్తానని పాఠశాలలో మూత్రశాలలు నిర్మాణం కొరకు అధికారుల దృష్టికి తీసుకు వచ్చినానని త్వరలో కార్యరూపం దాల్చబోతుందన్నారుపాఠశాల ఆవరణ లో ఎగుడు దిగుడు లేకుండా సమాంతరం చేయడానికి మొరం పోయిస్తానని తెలిపినారు మధ్యాహ్న భోజనం నిర్వహణ పట్ల ఇంకాస్త శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులను కోరారు మాజీ ఎస్ఎంసి చైర్మన్ అక్తర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని తెలిపారు కార్పొరేటర్ మరుపల్ల రవి చేతుల మీదుగా విద్యార్థులకు నూతన పాఠ్యపుస్తకములను యూనిఫారం లను అందజేశారు శ్రీమతి కరుణ కమలాకర్ల సహకారంతో విద్యార్థులకు స్వీట్ లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఏ ఏ పీసీ చైర్మన్ రాజేశ్వరి హెడ్మాస్టర్ జయప్రకాష్ ఉపాధ్యాయులు రేఖ భాగ్యలక్ష్మి సంధ్యారాణి సుకన్య బిక్షపతి ఉమా కుమారి వీరేంద్ర ప్రసాద్ జ్యోతిర్మయి పేరెంట్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# భావి తరాలు బాగుండాలంటే ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలి

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.





హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ న్యూ శాయంపేట పోచంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభ కార్యక్రమం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ కడియం కావ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, విద్యాశాఖ అధికారుల హనుమకొండ భావితరాలు బాగుండాలంటే ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం హనుమకొండ న్యూ శాయంపేట లోని పోచంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల పునః ప్రారంభ కార్యక్రమాన్ని ఎంపీ డాక్టర్ కావ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, విద్యాశాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఎంపీ, కలెక్టర్ మొక్కలు నాటి నీళ్ళు పోశారు. పాఠశాల ఆవరణలోని మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు, ముందు తరాలు బాగుండాలంటే ప్రతి ఒక్కరికీ విద్య అనేది అందుబాటులో ఉండాలన్నారు. సాధారణమైన విద్య కాకుండా నాణ్యమైన విద్యా బోధనా అందుబాటులో ఉండాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు కనిపెట్టుకొని ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన ఉంటుందని, క్వాలిఫైడ్ టీచర్లు ఉంటారన్నారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు నిబద్ధత, జవాబుదారితనం ఉంటుందని పేర్కొన్నారు. కాబట్టి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన విద్యార్థులు చదువులతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులను కోరారు. ఉపాధ్యాయులు సన్నద్ధమై పాఠ్యాంశాలను బోధించాలన్నారు. పాఠశాలల్లోని విద్యార్థులనే కాదు ఉపాధ్యాయులు ఎప్పటకప్పుడు ప్రేరణ పొందుతూ ఉండాలన్నారు. ఇదే విషయాన్ని ఇటీవల ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో తెలియజేసినట్లు వెల్లడించారు. తనకు విద్య, వైద్యం అనేవి రెండూ చాలా ఇష్టమైనవని పేర్కొన్నారు. విద్య వైద్య కార్యక్రమాలకు ఎప్పుడు పిలిచినా కూడా తప్పనిసరిగా వెళ్తానని చెప్పారు. ఇటీవల వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఉన్నటువంటి నాలుగు జిల్లాల డీఈవోలతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలు రావడానికి, వచ్చిన పిల్లలని విద్యాపరంగా ఎలా అభివృద్ధి చేయాలి, అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవడం, పాఠశాలలో తాగునీరు సరఫరా, టాయిలెట్స్ నిర్వహణ, మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం ఇలా అనేక అంశాలపై డీఈవోలతో నిర్వహించిన సమావేశంలో చర్చించామన్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎం శ్రీ పథకం కింద జిల్లా, రాష్ట్రంలో మరిన్ని ప్రభుత్వ పాఠశాలలను గుర్తించాలన్నారు. విద్యార్థులకు మెరుగైన, నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రైవేటు పాఠశాలల దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన సాగుతుందన్నారు . ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మిగతా రంగాల కంటే విద్యా బోధనలో ఎంతో ఆనందం ఉంటుందన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. ఈ పాఠశాలను మోడల్ స్కూల్ లా తీర్చిదిద్దాలన్నారు. ఎంపీగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తన వంతు సహాయాన్ని అందజేస్తాం అని పేర్కొన్నారు. గతంలో తన ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, ఇతర సామగ్రిని అందించేదని చెప్పారు. గతంలో ఫౌండేషన్ చైర్పర్సన్ గా పాఠశాలకు రెండుసార్లు వచ్చానని, ఇది పాఠశాలకు ఇప్పుడు ఎంపీగా రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజున పాఠశాలకు హాజరైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాల నిర్వహణతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ ను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని, ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన సాగుతున్నందున ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలన్నారు. ప్రతి తరగతి గదిలో ప్యానెళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 135 పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా కంప్యూటర్ బోధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణతో విద్యార్థులలో పురోగతి కనిపిస్తుందన్నారు. భవిష్యత్తులోనూ ప్రభుత్వ పాఠశాలల చుట్టుపక్కల ఉన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. విద్యార్థుల చదువుతోపాటు వారి ప్రవర్తన లోను మంచి మార్పులు తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం విజన్- మిషన్ తో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. క్వాలిటీ ఇంప్రూవ్మెంట్ కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థుల భావి జీవితానికి ఉపయోగపడే విధంగా పాఠ్యాంశాల బోధన చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ ఇస్తున్నట్లు చెప్పారు. బడిలో భాగస్వామ్యమైనప్పుడే సమాజంలో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు తల్లిదండ్రులు కూడా ప్రచారంలో భాగస్వామ్యం కావాలన్నారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉప్పలయ్య మాట్లాడుతూ చేయడం కోసం పాఠశాలలో 200పైగా విద్యార్థుల నమోదు శాతానికి పెంచేందుకు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 30 మందికి పైగా విద్యార్థులు పాఠశాలలో చేరినట్లు పేర్కొన్నారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన సాగుతున్న విషయాన్ని తెలియజేస్తూ రూపొందించిన కరపత్రాలతో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ ఎంపీ, కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మనోజ్ కుమార్, కాజీపేట పురుషోత్తం, శ్రావణ్ కుమార్, ఉపేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాధ, తదితరులతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ ప్రతినిధులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

# టీజీ ఈసెట్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించిన ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

గవర్నమెంట్ పాలిటెక్నిక్, వరంగల్ ప్రధానాచార్యులు డా. బైరీ ప్రభాకర్ ఆధ్వర్యంలో, కళాశాలలో %ట+జుజజు-%2025లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఘనంగా సత్కరించిన కార్యక్రమం నేడు 12 జూన్ 2025 న జరిగింది. ఈ సందర్భంగా, కళాశాలలోని వివిధ శాఖల నుంచి %ట+జుజజు% పరీక్షలో రాష్ట్ర స్థాయిలో టాప్ 20 ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ గారు మరియు అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు, మెమెంటోలు మరియు ప్రశంసాపత్రాలు అందజేసి వారి విజయాన్ని గౌరవించారు. వారు సాధించిన ర్యాంకులు గవర్నమెంట్ పాలిటెక్నిక్, వరంగల్‌కు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన డా. బైరీ ప్రభాకర్ మా కళాశాల విద్యార్థులు %ట+జుజజు%లో అత్యుత్తమ ప్రదర్శనతో రాష్ట్రస్థాయిలో టాప్ ర్యాంకులు సాధించడం ఎంతో గర్వకారణం. ఇది విద్యార్థుల కృషికి, అధ్యాపకుల మార్గదర్శనానికి మరియు వారి సమిష్టి శ్రమకు నిదర్శనం. చదువు పట్ల ఉన్న నిబద్ధత, పట్టుదల, స్థిరమైన లక్ష్య దృష్టితో వారు ఈ స్థాయికి చేరుకున్నారు. విద్యార్థుల ఈ స్ఫూర్తిదాయక ప్రదర్శన ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుంది. భవిష్యత్తులో వారు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను" అన్నారు. అధ్యాపక బృందం ఇతర సిబ్బంది కూడా ఈ విజయానికి తమవంతు కృషిని అందించినందుకు ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అన్ని శాఖల అధ్యాపకులు, ప్రోగ్రామ్ ఇన్‌చార్జులు, మరియు సహాయ సిబ్బంది సైతం అభినందనీయులని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు ర్యాంకుదారులు తన విజయ రహస్యాన్ని పంచుకుంటూ తమకు ఉత్తమ విద్యా వాతావరణం కల్పించిన కళాశాలకూ, పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులకూ, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధానాచార్యులు డా. బైరీ ప్రభాకర్ ,విభాగాధిపతులు,విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై, విజయోత్సవాన్ని మరింత ఉత్సాహంగా చేశారు.




# భూ నిర్వాసితులకు త్వరితంగా పరిహారం చెల్లించండి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణంలో భూముల అప్పజెప్పిన భూ నిర్వాసితులకు పెండింగ్‌లో ఉన్న పరిహారం త్వరితగతిన చెల్లించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి తో కలిసి కలెక్టర్ ఇన్నర్ రింగ్ రోడ్ భూ నిర్వాసితులకు పరిహారం చెల్లింపు, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో రాజీవ్ మెగా టౌన్షిప్ లే అవుట్ అనుమతుల పురోగతి తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇన్నర్ రింగ్ రోడ్ ఏర్పాటులో గొర్రెకుంట, ఏనుమాముల, ఖిలా వరంగల్, ఉర్సు మండలాల్లోని గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులకు పెండింగ్లో ఉన్న భూ సేకరణ పరిహారాన్ని త్వరితంగా చెల్లించాలని అధికారులను ఆదేశించారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో ప్రభుత్వం భూపట్టాలు అందజేసిన 863 మందికిరాజీవ్ మెగా టౌన్షిప్ ఏర్పాటు నిమిత్తం వెంటనే లేఅవుట్ అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కే యం టి పి జోనల్ మేనేజర్ స్వామి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి,కుడా పిఓ అజిత్ రెడ్డి, తాసిల్దార్లు నాగేశ్వరరావు రాజ్ కుమార్, మొహమ్మద్ ఇక్బాల్, రియాజుద్దీన్, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ జీరో పర్మిట్‌ను వెంటనే అమలు చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఖనిజ అనుమతుల అమలుపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం.



హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ ప్రభుత్వ పనులకు సంబంధించి చిన్న తరహా ఖనిజాలైన కంకర, మట్టి కోసం ఆన్లైన్ జీరో పర్మిట్ విధానం ద్వారా అనుమతులు తీసుకునే విధంగా కాంట్రాక్టర్లకు అవగాహన కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఇసుక, కంకర, తదితర ఖనిజ వనరులకు సంబంధించి ఆన్లైన్ జీరో పర్మిట్ సిస్టం, టీజీఎండిసి ద్వారా ఇసుక అనుమతులు తీసుకునే విధానంపై మైనింగ్, టీజీఎండిసి, రెవెన్యూ, పోలీస్, రవాణా, తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇసుక, మట్టి, కంకర, చిన్న తరహా ఖనిజ వనరులు, అనుమతులు తదితర మైనింగ్ అంశాలకు సంబంధించిన వివరాలను జిల్లా మైనింగ్ శాఖ ఏడి రవిశంకర్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఆన్లైన్ జీరో పర్మిట్ ను అధికారులు అమలు చేయాలని అన్నారు. ఇంజనీరింగ్ శాఖల అధికారులు ప్రభుత్వ పనులను చేపట్టిన కాంట్రాక్టర్లు ఆన్లైన్ జీరో పర్మిట్ కు దరఖాస్తు చేసినట్లయితే వెంటనే ఆమోదించాలన్నారు. తద్వారా జీరో ఆన్లైన్ పర్మిట్ విధానం ఏర్పరచి ఎక్కడ కూడా అక్రమ ఖనిజ రవాణా జరగకుండా చర్యలు తీసుకున్నట్లవుతుం దన్నారు. ఇంజనీరింగ్ శాఖలకు ఎంత మేరకు ఇసుక అవసరం అవుతుందో విధిగా టీజీఎండిసికి సమర్పించాలన్నారు. 1,2 ఆర్డర్ల వాగులలో ఇసుక అక్రమ రవాణా, ఇసుక వెలికితీతకు సంబంధించి జిల్లాలో పరిపాలన పరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక అవసరం ఎంతో ఉందని, సాండ్ బజార్ ద్వారా ఆన్లైన్లో తీసుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ధర్మసాగర్, హసన్ పర్తి, ఆత్మకూర్ మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉపయోగపడే విధంగా సాండ్ బజార్ కోసం 5 ఎకరాల చొప్పున గుర్తించాలని తహసీల్దార్లను ఆదేశించారు. శుక్రవారం నుండి ఇందిరమ్మ ఇండ్లకు కావలసిన ఇసుకను తీసుకునేందుకు లబ్ధిదారులకు కూపన్లను అందజేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల నిమిత్తం లబ్ధిదారులకు ఒక రేటు ప్రకారమే ఇండ్ల నిర్మాణ పనులు చేసే విధంగా మండల స్థాయిలో ప్రైస్ కమిటీ ఉండాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడ కూడా ఇష్టారీతిన ఇసుకను, చిన్న తరహా ఖనిజాలు తీయకుండా అధికారులు కాంట్రాక్టర్లకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఇసుక విధానం, అనుమతులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి.గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఏసీపీలు, వివిధ ఇంజనీరింగ్ విభాగాల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.